


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 14 నవంబర్ 2025

పేజీలు 14


# నేనెవరో..? ఎలాంటివాడినో తెలుసా?



నేనెవరో...నా.. గతం ఏంటో.. నేనెలాంటివాడినో.. తెలుసా.. మున్ముందు మీ సార్ నిన్ను కాపాడుతాడా? చూస్తా... అంటూ ట్రెజరీ ఉద్యోగి సీనియర్ అకౌంటెంట్ శంకరనారాయణ ఏకంగా ' నేటి దినపత్రిక సూర్య 'విలేఖరిని బెదిరింపులకు గురిచేసిన సంఘటన గురువారం తహసీల్దార్ కార్యాలయంలోని ఎక్సైజ్ స్టేషన్ వద్ద చోటుచేసుకుంది.

**మున్ముందు నీ సార్ నిన్ను కాపాడుతాడా..చూస్తా..**

**నువ్వు సూర్య విలేఖరివా.. నిన్ను చంపితే దిక్కెవరు?**

**ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ శంకర్**

04










**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** అక్టోబర్ 30న ట్రెజరీ నియంత, అధికారం అండగా ఆకాశమే హద్దుగా బెదిరింపులు, యూనియన్ అధ్యక్షుడు నంటూ విధులకు డుమ్మా.... నవంబర్ 1న జోరుగా హుషారుగా ఎన్జీవో కార్యాలయంలో పేకాట మద్యం, అసాంఘిక కార్యకలాపాలు కు వేదికగా మారిన ధర్మవరం ఎన్జీవో హోమ్, నవంబర్ 9న అక్కడ అంతా ఆయన ఇష్టం, కూటమి ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని... నచ్చని వారిపై బెదిరింపులు భౌతిక దాడులు అన్న ప్రధాన శీర్షికలు "నేటి దినపత్రిక సూర్య"లో ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో పేకాట బంద్ కావడంతో పాటు ట్రెజరీ కార్యాలయానికి ఎన్నడు వెళ్ళని ఆయన ఈ కథనాల ద్వారా డ్యూటీ కి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## సమర్థవంతంగా సేవలందించండి

**జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**ఉమ్మడి జిల్లాలో 10 మంది ఏఓలకు ఎంపీడీఓలుగా పదోన్నతి**

**మండలాలు కేటాయిస్తూ ఉత్తర్వులు అందించిన చైర్ పర్సన్**

**కొత్త ఎంపీడీఓలకు గిరిజమ్మ కర్తవ్యబోధ**

**అనంతపురం న్యూ టౌన్, మేజర్ న్యూస్:** మీపై మరింత బాధ్యత పెరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సమర్థవం తంగా పని చేయండి. అభివృద్ధి, సంక్షేమా నికి చిత్తశుద్ధితో కృషి చేయండి. మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా సేవలు అందించి విధి నిర్వహణలో మంచిపేరు తెచ్చుకోండి అంటూ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ కర్తవ్య బోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న పది మంది ఏఓలకు ఎంపీడీఓలుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా పరిషత్ కార్యాల యంలోని తన ఛాంబర్‌లో గురువారం ఉత్తర్వులు అందించారు. వారికి శు భాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి, సమర్థవంతంగా సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎంపీడీఓలుగా పదోన్నతి పొందిన వారి వివరాలు, ఏయే

మిగతా 3లో

02

## అనుమతితో మట్టి రవాణా చేస్తే హర్షిస్తాం

**అక్రమంగా తరలిస్తే చర్యలు**

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతనే.. మట్టి రవాణా చేయాలని. ఎవరు కూడా.. అనుమతులు లేకుండా మట్టిని రవాణా చేస్తే

**శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు అంకురార్పణ..**

## నారాయణ సేవతో ప్రారంభం..

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు అంకురార్పణ జరిగింది. గురు వారం ఉదయం ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసా యి బాబా శత జయంతి వేడుకలను పురస్కరిం చుకొని నారాయణ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి పూజలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అంతర్జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండే తదితరులు భోజనం ఏర్పాట్లకు సంబంధించి పూజలు నిర్వహించారు. 13 నుంచి 23 వరకు ప్రశాంతి నిలయంతో పాటు పడమర గేట్, యనుములపల్లి సర్కిల్ తదితర ప్రాంతాలలో నారాయణ సేవలో భాగంగా శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు విచ్చేసే భక్తులకు భోజనం అందించడానికి అవసరమైన ఏర్పాట్లను చేపట్టారు. ఈనెల 23 వరకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రికి భోజనం అందించ డానికి అవసరమైన సౌకర్యాలను సిద్ధం చేశారు. ఈనెల 17 వరకు రోజుకు 40 వేల మందికి చొప్పున భోజనం అందించడానికి ఏర్పాట్లను చేపట్టారు. 18 నుంచి 23 వరకు రోజుకు లక్ష మంది చొప్పున భోజనం సౌకర్యం కల్పించడానికి



పలుచోట్ల ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు పలు రాష్ట్రాలకు చెందిన శ్రీ సత్యసాయి సేవా సంస్థలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టపర్తికి విచ్చేశారు. జయంతి వేడుకలలో పాల్గొనే భక్తులకు తాగునీటి సరఫరాతో పాటు భోజన సౌకర్యం కల్పించడానికి,

మిగతా 2లో

## అనంతలో ముగ్గురు కిలేడీలు!!

**ఆటోలో ప్యాసింజర్లుగా ఎక్కి 25 తులాల బంగారం చోరీ!!**

**ఈనెల ఏడవ తేదీ బాధితురాలు ఎస్కే యూనివర్సిటీ వద్ద నుంచి అనంతపురంకి వస్తూ ఉండగా మార్గమధ్యంలోని ఆటోలో బంగారం చోరీ!!**

**ఎన్నో మలుపుల తర్వాత నిన్నటి దినం రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బంగారం చోరీ కేసు నమోదు విచారణ!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** :అనంతపురం నగర శివారులోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ సమీపంలో నివసిస్తున్న రమాదేవి అనే మహిళకు నగర ప్రయాణం తీవ్ర ఆందోళనకు గురి చేసింది. వివరాల ప్రకారం,రమాదేవి 7 వ తేదీ సాయంత్రం, అనంతపురం నగరంలో ఉన్న తన బంధువుల ఇంటికి రావడానికి షేర్ ఆటోలో బయలుదేరింది. పెళ్లికి వెళ్లే ముందు బంధువుల ఇంట్లో తన, బంగారాన్ని ఉంచి వెళ్లాలన్న ఉద్దేశ్యంతో బ్యాగులో 25 తులాల బంగారం తీసుకువచ్చినట్లు తెలిపింది. ఆమె ప్రయాణిస్తున్న ఆటోలో కొంతదూరం వెళ్లిన తర్వాత సర్కిల్ వద్ద మరో ముగ్గురు వ్యక్తులు ఎక్కారు. మొత్తం నలుగురు కలిసి కొంతదూరం ప్రయాణించిన తర్వాత, నగరంలోని పాతూరు బసవన్న గుడి సమీపానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆటో డ్రైవర్‌కి డబ్బులు ఇవ్వడానికి బ్యాగ్ ఓపెన్ చేయగా, అందులో ఉండాల్సిన 25, తులాల బంగారం కనిపించకపోవడంతో ఆమె షాక్‌కు గురైంది. నందిని సర్కిల్ వద్ద దిగి పక్కనే ఉన్న డ్రెస్ సర్కిల్ కి వెళ్ళింది అక్కడ మళ్ళీ బ్యాక్ డిపాజిట్ చేసి షాపింగ్ చేసి తర్వాత బంగారం పోయిందని నిర్ధారణ కావడంతో బయలుదేరి ఇంటికి వెళ్ళింది ఇంట్లో కూడా చూసుకుంది ఇంట్లో కూడా

మిగతా 3లో

# మా కడుపు కొట్టకండి...

## - పండ్లతోటల రైతుల ఆందోళన



తాడిపత్రి, మేజర్ న్యూస్: మా కడుపు కొట్టకండి అంటూ పండ్ల తోటల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా పలు రకాల పండ్లు ( జామ, మామిడి, సపోటా, టెంకాయ) సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. మాకు జీవనాధారంగా ఉన్న ఈ తోటలను అధికారులు ఖాళీ చేయించడానికి సిద్ధపడ్డారని అన్నారు. అలాగే చెట్లకు నీటిపారకం లేకుండా విద్యుత్ తొలగించి రైతులను నష్టపెట్ట దానికి చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మా బాధ వినాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుడిసెలు ఖాళీ చేయకపోతే..

# చంపుతామని బెదిరిస్తున్నారు

### - వారి నుంచి..రక్షణ కల్పించి న్యాయం చేయండి

### -జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధిత మహిళల ఫిర్యాదు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురము రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి పంచాయితీలోని సర్వే నెం. 215లో పేదల పేరుతో గుడిసెలు వేయించి..అక్రమ వసూళ్లను ప్రశ్నించిన మాపై దాడులు చేసి.. మేము వేసుకున్న గుడిసెలను ఖాళీ చేసి..వెళ్లిపోవాలని..లేకపోతే .. చంపుతా మని బెదిరిస్తున్న ఓబులరాజు, శీన, ఆదిశేషు, నరేంద్రలపై చర్యలు తీసుకు ని..మాకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని..దాదాపు 50 బాధిత మహి ళలు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా మహిళలు రమాదేవి, కుళ్లాయప్ప, అనుసూయమ్మలు మాట్లాడుతూ ఉప్పరపల్లి పంచాయితీలోని సర్వే నెం. 215లో దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తున్నారని తెలుసుకుని.. కూలీ పనులు చేసుకునే దాదాపు 250 నిరుపేదలు..నగరానికి దగ్గర అని.. ఎంతో ఆశపడి. అప్పులు తెచ్చి గుడిసెలు వేసుకున్నామన్నారు. గుడిసెలు వేసుకునే సమయంలో ఒక్కొక్క గుడిసెకు.. నాయకులకు రూ.3000లు చొప్పున ఇచ్చామన్నారు.



అయితే ఇటీవల మళ్లీ డబ్బులు ఇవ్వాలని.. కాలనీ పెద్దలుగా చెబుకునే. ఓబు ల రాజు, శీన, ఆదిశేషు, నరేంద్ర, ఈడిగ వెంకటేష్, ఈడిగ జయలక్ష్మి, భాషా అడిగారని..డబ్బులు ఇవ్వకపోవడంతో మీరు గుడిసెలు ఖాళీ చేయాలని.. రోజూ మా గుడిసెల వద్దకు వచ్చి..కొందరు మహిళలను ఉసిగొల్పి..బెదిరి, కత్తులతో దాడులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిసెలను ఖాళీ చేయకపోయినా...పోలీసులకు, అధికారులను ఫిర్యాదు చేసినా చంపుతామని బెదిరిస్తున్నారని..రోజూ..రోజూ తామంతా భయపడు తూ.. ఎప్పుడు..ఏం జరుగుతోందనని ఆందోళన చెందుతున్నామన్నారు. బెదిరింపులకు పాల్పడు తున్న వారిపై చర్యలు తీసుకుని..మాకు రక్షణ కల్పించి.. న్యాయం చేయాలని...జిల్లా ఎస్పీ కార్యాలయ అధికారులను బాధిత మహిళలు కోరారు.

## శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు అంకురార్పణ.. నారాయణ సేవతో ప్రారంభం..

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడానికి సేవాదళ్ సభ్యులు ఇప్పటికే పుట్టపర్తికి పెద్ద సంఖ్యలో విచ్చేశారు. జయంతి వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నిరంతరం భక్తుల సేవలో తరించడానికి సేవాదళ్ సభ్యులు జయంతి వేడుకలలో పాల్గొంటున్నారు. ప్రశాంతి నిలయంలో గురువారం నారాయణ సేవ ప్రారంభం కాగా మొదటి రోజే వేల మంది భక్తులు ఈ సేవలో పాల్గొన్నారు.

## ఘనంగా 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్ర లోని గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో 58 వ జాతీ య గ్రంధాలయ వారోత్సవా లు ఘనంగా నిర్వహించి నట్లు గ్రంధాలయ అధికారి జి కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు గ్రంధాలయ వారోత్సవా లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు శింగనమల జెడ్పీహెచ్ పాఠశాలలో విధ్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిం చినట్లు తెలియజేశారు. గెలుపొందిన వారికి వారోత్సవాల చివరి రోజున బహు మతులు అందిస్తామని తెలియజేశారు. వాల్ పోస్టర్లు, పాంప్లెట్లు ఆవిష్కరించామని తెలియజేశారు. అందరు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

## ఆకస్మికంగా ఫెర్టిలైజ్ దుకాణములు, పెస్టిసైడ్ దుకాణాలు తనిఖీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం నందు వ్యవసాయ అధికారిని డి లీనా వసుంధర ఆకస్మికం గా పట్టణంలోని ఫెర్టిలైజ్ దుకాణములను ఫెర్టిలైజర్ మరియు పేస్టిసైడ్ దుకాణంలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని అన్నదాత ఫెర్టిలైజర్ షాపు నందు తనిఖీలు జరపడం జరిగింది. ఈ తనిఖీలలో రైతులకు ఇచ్చు క్యాష్ మెమో నందు రైతులు సంతకాలు మరియు డీలర్ సంతకం లేని కారణంగా మరియు భౌతిక నిలువలకు మరియు స్టాక్ రిజిస్టర్ నిలువలకు తేడా ఉన్న కారణంగా 14:35: 14, విలువ 20,350 రూపాయలు 20:20:0: 13 విలువ 7000 రూపాయలు 24:24:0:8 విలువ 30,600 రూపాయలు 10:26:26, విలువ 12600 రూపాయలు 9:24 :24, విలువ 7600 రూపాయలు 8 :21 :21 విలువ 34,200 రూపాయలు యూరియా విలువ 79, 950 రూపాయలు మొత్తం 1,92,300 రూపాయలు విలువగల ఫెర్టిలైజర్ ను సీజ్ చేయడం జరిగింది 6ఏ కేసు పెట్టి కలెక్టర్ కి నివేదికలు పంపడం జరుగుతుంది అని అలాగే అనుమతులు లేని పురుగు మందులు మరియు స్టాక్ రిజిస్టర్ లో లేని పురుగు మందులు రూ.50,99,296లు విలువ గల పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది అని వ్యవసాయ అధికారి డి లీనా వసుంధర తెలియచేడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్ లోకనాథ్ పాల్గొన్నారు.

## అనుమతితో మట్టి రవాణా చేస్తే హర్షిస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

చట్టపరమైన చర్యలను తీసుకోవాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మండల అధికారులను గురువారం ఆదేశించారు. మండలంలోని కొండలు, గుట్టలు లేదా ఇతర ప్రాంతాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మట్టి తవ్వడం, రవాణా చేయడం చట్టపరంగా నేరమని, పోలీసు , రెవిన్యూ అధికారులు అక్రమ మట్టి రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మైనింగ్ , జియాలజీ శాఖ నుండి అనుమతి పొంది, రాయల్టీ చెల్లించి, లీజు గల భూముల నుండి మట్టిని తవ్వి రవాణా చేస్తే ఎటువంటి అభ్యంతరం ఉండదన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించి, చట్టబద్ధంగా మైనింగ్ , జియాలజీ శాఖ అనుమతులతో మాత్రమే మట్టి రవాణా చేయవలసిందిగా ట్రాక్టర్ యజమానులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమ మట్టి తవ్వకం, రవాణా జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మట్టి అక్రమంగా తరలిపోతుందని విమర్శలు చేశారు, నేడు రూల్స్ ప్రకారం జరుగుతున్నదాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇలా ఏం చేసినా రాజకీయం చేయడం సర్వసాధారణమైంది. కూటమి ప్రభుత్వానికి నియమ నిబంధనలు ఉన్నాయి వాటికి కట్టుబడి పని చేస్తాము, గత వైసిపి ప్రభుత్వం మాదిరి కొండలను సైతం అక్రమంగా తరలిచ్చేటువంటి విధానానికి మేము వ్యతిరేకం,ట్రాక్టర్ డ్రైవర్లు అనుమతితో మట్టి తరలించడం నేను కూడా హర్షిస్తానని తెలిపారు. అక్రమ మట్టి తవ్వకం , రవాణా జరిగితే తప్పకుండా చర్యలు తీసుకోబడతాయనీ,ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామనీ.. చట్టాన్ని గౌరవించాలని ఎమ్మెల్యే తెలిపారు.

## నేటినుంచి ఆర్ఎస్ కెలలో ఈ పంట నమోదు జాబితా ప్రదర్శన

### - జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : జిల్లాలో 2025 ఖరీఫ్ కు సంబంధించి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటల సాగు, బీడు భూములను ఈనెల 13 వరకు ఈ పంటలో నమోదు చేయడం జరిగిందని, ఈ జాబితాలను సామాజిక తనిఖీలో భాగంగా ఈనెల 14 నుంచి 17 వరకు గ్రామాలలోని ఆర్ఎస్ కె కేంద్రాలలో ప్రదర్శించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శించిన జాబితాలలో రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతు సేవా కేంద్రాల పరిధిలోని విఏ ఏ, విహెచ్ఏ, వివిఎస్ఏ, ఎంపీఈవోలను సంప్రదించి తెలియజేయాలని, ఈ క్రాప్ సవరణకు చివరి గడువు ఇదేనని, ఆ తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు చేయడం జరగదని ఆమె తెలియజేశారు.

## భర్త చేతిలో భార్య హతం..





**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప గ్రామంలో క్షణికావేశంలో అతి కిరాతకంగా కొడవలితో కట్టుకున్న భార్యను కొడవలితో హతమార్చిన సంఘటన బెలుగుప్పలో చోటు చేసుకుంది. ఆంజనేయులు అనే వ్యక్తి డ్రైవర్ గా పని చేసేవాడు, భార్య శాంతి (26) ని కొడవలితో నరికి చంపడం జరిగింది. ఎందుకు చంపాడనేది వివరాలు తెలియాల్సి ఉంది. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఘటన స్థలాన్ని రూరల్ సీఐ మహానంది, ఎస్ఐ శివ, ట్రైనింగ్ ఎస్సై మహేష్ వివరాలు ఆరా తీశారు.

## సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు ఎస్సీ, ఎస్టీ యువత నుంచి దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) ఉచిత శిక్షణ కోసం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత, అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమం విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని, ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ 2025 డిసెంబర్ 12 నుండి ప్రారంభమై, 2026, ఏప్రిల్ 10 వరకు శిక్షణ కొనసాగుతుందని, ఈ శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. మొత్తం 300 మంది అభ్యర్థుల ఎంపికను శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ ఎంపిక కు స్క్రీనింగ్ పరీక్ష మెరిట్ ద్వారా జరుగుతుందని, మొత్తం సీట్లలో 33% కేటాయించినట్లు డిడి తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, నవంబర్ 16 నుండి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని డిడి తెలిపారు. దరఖాస్తు, పూర్తి వివరాల కోసం అభ్యర్థులు ఏపీ స్టడీ సర్కిల్. ఏపీసిఎఫ్ ఎస్ఎస్. ఇన్ లో సందర్శించాలని డిడి కుష్బూ కొఠారి తెలియజేశారు.



## రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్రపై వ్యాసరచన పోటీలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో "రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు గుంతకల్లు ఎస్.కె.పి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య పర్యవేక్షణలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయి. కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్.కె.పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య, కళాశాల అధ్యాపకులు గోపి నాయక్, జమీల బేబి, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు జి.ఎం. రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి బి వెంకటరాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువల పరిరక్షణలో మీడియా కీలకంగా వహిస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మీడియా నిష్పక్షపాత పాత్ర అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు సమాజంలోని వాస్తవాలను విశ్లేషించి, సత్యనిష్ఠతో రచనలు రాయాలని సూచించారు. విజేతలకు ఈ నెల 16వ తేదీన జరగనున్న జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవి శంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, కళాశాల అధ్యాపకులు వనజమ్మ, అరుణ జ్యోతి, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు కురుబహరి, గుడిసె చిన్న, రఘునాథ్ రెడ్డి, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక..

### చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి,పి శ్రీనివాస ఆంజనేయమూర్తి.

కూడేరు మేజర్ న్యూస్: స్థానికమండలకేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణం యందుగురువారం మండల విద్యుత్ శాఖ అధికారి ఏ,ఈ,మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలోవిద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,చైర్ పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యుత్ వినియోదారుల గురించి వారు మాట్లాడుతూ,వినియోగదారులు తమ యొక్క సమస్యలను లిఖితపూర్వంగాకూడా ఈ చిరునామాకు,చైర్ పర్సన్ సి జి ఆర్ ఎఫ్ ఏపీఎస్పీడీసీఎల్ 19/13/65 శ్రీనివాసపురం విద్యుత్ నిలయం తిరుచానూరు రోడ్డు తిరుపతి అడ్రస్ కు తెలపవచ్చుఅని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలు ఫీజు పోవుట, విద్యుత్ తీగల మరమ్మతులు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తులు లేదా కాలి పోయిన, వాటి స్థానములో మరమ్మత్తుచేయబడినఅమర్చుట.విద్యుత్ సరఫరా నిలిపివేతకు కాలపరిమితి. విద్యుత్తు వోల్టేజ్,హెచ్చు తగ్గులు,సబ్ స్టేషన్ నిర్మాణము.విద్యుత్ మీటర్లలో లోపాలకు సంబందించిన విషయాలు,కొత్త విద్యుత్ సర్వీసులు, అదనపు లోడు మంజూరుయజమాని పేరు, క్యాటగిరి, ఇతర మార్పిడి అంశాలువిద్యుత్



వినియోగదారుల బిల్లులలో లోపాలుసరిచేయట.తరువాత విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కాలపరిమితి అంశాలు.పైన ఉదహరించినవి కాకుండా, విద్యుత్ చౌర్యమునకు సంబంధించిన సమస్యలుసాధ విద్యుత్ సరఫరా నిలిపివేత పవర్ గ్రిడ్, గ్రిడ్ ఆదేశాలకు లోబడి మినహా ఏ సమస్యలైనను ఫోరం అంగీకరించెదరు. ఏ విధముగా సమస్యను ఫోరం వారికి తెలియజేయాలి వినియోగదారులకు సూచించారు. మీపరిధిలోని విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నచో తమ దృష్టికి తేవలయని నియోగుదారులను కోరారు. సంబంధిత విద్యుత్ అధికారికి సమస్య తెలియజేసి ఫిర్యాదుకురసీదుపొందవలెను తెలియజేయవచ్చును విద్యుత్ వినియోగదారుల తమ సమస్యల పరిష్కారం కొరకు ఆన్లైన్ ద్వారా సిజిఆర్ఎఫ్కు ఫిర్యాదు చేసుకొనవచ్చును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఆర్థిక సభ్యులు జి. మధు కుమార్, సాంకేతిక సభ్యులు ఏ.శ్రీనివాస్ బాబు, స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాటా వెంకటేష్, జయప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, శ్రీధర్ నాయుడు, మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నేడు తెదేపా పార్టీ కన్వీనర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న కాదలూరు మోహన్ రెడ్డి



డి.హీరేహాళ్ మేజర్ న్యూస్: హీరేహాళ్ మండల తెదేపా పార్టీ కన్వీనర్ గా కాదలూరు మోహన్ రెడ్డి ఇటీవల నియమితులైన విషయం విధితమే.. శుక్రవారం రాయదుర్గం లో ని శ్రీ మద్యనేశ్వర కళ్యాణ మండపం లో మధ్యాహ్నం 03: గం,లకు మోహన్ రెడ్డి తెదేపా పార్టీ మండల కన్వీనర్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్నారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అభిమానులు, మండలం లో ఉండే నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.. ఈ నేపథ్యంలో మండల పార్టీ నూతన కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతను అహర్నిశలో పార్టీ కోసం శ్రమిస్తానని తెలిపారు.

## ఎం.ఎల్.సిని కలిసిన సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్: స్థానిక ఆర్.బి గెస్ట్ హౌస్‌లో ఎం.ఎల్.సి రాంభూపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి సచివాలయ ఉద్యోగుల ప్రమో షన్‌ల అంశం, సర్వే అంశాలపై విన్నవించడం జరిగింది.. ఆరు సంవత్సరాలు పూర్తయినా ప్రమోషన్స్ రాకపోవడం.. సెక్రటరీస్ సర్వేలకు వెళ్ళినప్పుడు ఆఫీస్‌లో ఖాళీ కుర్చీల ఫోటోలు మీడియాలో వైరల్ అవ్వడం నోషనల్ ఇంక్రిమెంట్ల అంశాలపై పురోగతి రాకపోవడం పట్టణ ప్రాంతాల్లో ప్రజలు సర్వేలకు, ఓ.టి.పి చెప్పడానికి విముఖత చూపడం సెక్రటరీస్ అందరికి మాతృశాఖ ద్వారా జాబ్ చార్ట్ నిర్దేశించేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం నాయ కులు వరప్రసాద్, రాఘవేంద్రరావు, మహేశ్ , శ్రీనాథ్, రవీంద్ర, ధనుం జయ, ఆదినారాయణ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## సమర్థవంతంగా సేవలందించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

మండలాలు కేటాయించారనే సమాచారం ఇలా...అనంతపురం జెడ్పీలో ఏఓగా పని చేస్తున్న బి.రత్నాబాయిని పెద్దపప్పూరు ఎంపీడీఓగా నియమించారు. కనగానపల్లి ఏఓగా పని చేస్తున్న వేంకటా చలపతిని అదే మండలానికి నియమించారు. గుడిబండ ఏఓ గంగాధర్ ను అగలి ఎంపీడీగా నియమించారు. రొద్దం ఏఓ రామ్ కుమార్ ను తనకల్లుకు, నల్లచెరువు ఏఓ రామకృష్ణను గాండ్లపెంటకు, కుందుర్పి ఏఓ హరికృష్ణ బాలాజీని చిలమత్తూరుకు, కళ్యాణదుర్గంలో పని చేసే దేవదాస్ ను గుంతకల్లుకు, కూడేరులో పని చేస్తున్న రాధాకృష్ణను విడపనకల్లుకు, గార్లదిన్నెలో పని చేస్తున్న దామోదరమ్మను హిందూపురానికి, బుక్కపట్నంలో పని చేస్తున్న అశోక్ రెడ్డిని నల్లచెరువు ఎంపీడీఓగా నియమించారు. తక్షణం తమకు కేటాయించిన స్థానాల్లో చేరిపోవాలని చైర్ పర్సన్ గిరిజమ్మ ఆదేశించారు.

## సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలను తనిఖీ చేసిన

### జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలోని ఉదిరిపికొండ ఉన్నత పాఠశాలను డిఇఓ ప్రసాద్ బాబు మరియు ఎం డి ఎం అసిస్టెంట్ డైరెక్టర్ మునీర్ ఖాన్ సందర్శించారు. సమ్మేటి అసెస్మెంట్ వన్ పరీక్షలలో భాగంగా మధ్యాహ్నం ఆరు ఏడు తరగతుల విద్యార్థులు రాస్తున్న గణితం పరీక్షను పరిశీలించారు అదేవిధంగా వివిధ తరగతుల విద్యార్థులను చదివించడం జరిగింది. అలాగే కొత్తగా హై స్కూల్ గా అప్గ్రేడ్ అయిన సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత 100% తీసుకురావాలని ఉపాధ్యాయులను ఆదేశించడం అయినది. ఇందులో హెడ్మాస్టర్ హరి శ్రీ ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు ఉన్నారు.

## అనంతలో ముగ్గురు కిలేడీలు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

బంగారం లేదు చేసేదేం లేక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. పోలీసులు లోతుగా దర్యాప్తు విచారణ. ఆందోళన చెందిన రమాదేవి వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నగరంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి, షేర్ ఆటో ఎక్కిన ప్రయాణికుల వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. పెళ్లి కోసం వెళ్తూ, బంగారం కోల్పోవడంతో రమాదేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. “బంగారం పెళ్లి కార్యక్రమం కోసం ఉంచుకున్నది, ఇంతలో ఇలా జరిగిపోతుందని ఊహించలేదు” అని కన్నీరు మున్నీరు అయింది. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేస్తూ, త్వరలోనే నిందితులను గుర్తిస్తామని తెలిపారు.

## పట్టణంలోని వాల్మీకి సర్కిల్ దగ్గర కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

### నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వాల్మీకి సర్కిల్ దగ్గర కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు.

## నేడు గుమ్మగట్ట మండల కన్వీనర్ గా కాలువ సన్నన్న ప్రమాణ స్వీకారం.. తరలిరావాలని పిలుపు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆశీస్సులతో యువ నాయకుడు కాలవ భారత్ సహకారంతో శుక్రవారం గుమ్మగట్ట మండల కన్వీనర్‌గా కాలువ సన్నన్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాల్వ సన్నన్న గురువారం మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొంటున్నార న్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 03:30 గం,లకు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి మద్దానేశ్వర స్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ ఉంటుంది. అనంతరం మద్దానేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం ఉంటుంది. కావున మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, కో యూనిట్ ఇంఛార్జిలు, బి.ఎల్.ఎలు, కో బి.ఎల్.ఎలు మరియు గ్రామ, వార్డు కమిటీ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తనను ఆశీర్వదించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

## తహసిల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన ఆర్డీవో వసంత బాబు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో వసంత బాబు ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ కు సంబంధించి 22 రీ ఓపెన్ కావడంతో హౌసింగ్ సంబంధించి ఇతరత్రా వాటిపై 10 మంది లబ్ధిదారులతో మాట్లాడడం జరిగిందని, ఇదివరకు ఇల్లు వచ్చిన వారితో ఇతరత్రా ఈ కేవైసీ లింక్ కావడంతో సమస్యలు ఏర్పడ్డాయని త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అనిల్ కుమార్, డీటీలు గురుబ్రహ్మ, మధుసూదన్ రావు, ఆర్ఐ నాగేష్ విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభించిన డ్రైనేజీ నిర్మూలనకు తాత్కాలిక చర్యలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణ శివారు జాతీయ రహదారి కేకే పెట్రోల్ బంక్ వద్ద స్తంభించిన డ్రైనేజీ నిర్మూలనకు తాత్కాలిక చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. గురువారం ఎంపీడీవో రవి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఐజయ్యతో కలిసి పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ స్తంభించిన డ్రైనేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ మురుగు నీటి కాలువ ఏర్పాటు లేకపోవడంతో వర్షపు నీటితో కలిపి డ్రైనేజీ నీళ్లు కేకే పెట్రోల్ బంక్ వెనుక ప్రైవేట్ వ్యక్తుల నివాసాల్లోకి వెళుతున్నట్లు తెలిపారు. స్థానికులు స్తంభించిన డ్రైనేజీని తొలగించాలని ఎన్నోసార్లు పంచాయతీ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. స్తంభించిన డ్రైనేజీ తొలగించేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాలువలో మురుగు నీటి ప్రవాహం వెళ్లే విధంగా జెసిబి తో మట్టి కాలువ ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, కలందర్, పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, మహేష్, రామాంజనేయులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డీలర్ జేసిబి బాష ఆహ్వానం మేరకు కేశఖండమునకు హాజరైన మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రానికి చెందిన 3వ వార్డ్ డీలర్ జెసిబి బాషా ఆహ్వానం మేరకు పెనుకొండ దర్గాలోని అతని తమ్ముని కూతురు కేశఖండన కార్యక్రమంలో కంబదూరు మాజీ టిడిపి సర్పంచ్ గాజుల శ్రీరాములు, టిడిపి ప్రస్తుతం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, వన్నూరుషా, మంజు చరణ్ తదితరులు పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: నేడు తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మగట్ట మండలం ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## 'సూర్య'వార్తకు స్పందన

### డ్రైనేజిలో పేరుకుపోయిన పూడిక..తొలగింపు

### యథావిధిగా ముందుకెళ్లుతున్న మురుగునీరు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డ్రైనేజిలో పూడిక పేరుకుపోయి.. మురుగు నీరు ముందుకు వెళ్లక..నిల్వ ఉండటంతో. దుర్వాసనతో అనంతపు రము రూరల్ మండలం రాచానుపల్లి ఎస్సీ కాలనీ వాసుల ఇబ్బందులపై గురువారం సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తపై అనంతపురము ఎంపీడీవో పి.దివాకర్ .. స్పందించి..డ్రైనేజిలో పూడికను తీయించా లని.. రాచానుపల్లి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీని ఆదేశించారు. ఆయన పంచాయతీ పారిశుద్య కార్మికులతో డ్రైనేజిలో పేరుకుపోయిన.. పూడికను..ప్రవహానికి అడ్డుపడిన చెత్తను తొలగింపు పనులు చేయించారు. దీంతో కాలువలో మురుగునీరు యథావిథిగా ముందకెళ్లుతుంది. పూడిక తొలగించేలా వెంటనే చర్యలు తీసుకోవడంపై మండల ఎంపిడివో పి.దివాకర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫికి ఎస్సీ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే సైడు కాలువలు నిర్మించి.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను వారు కోరారు.

## నేనెవరో... ఎలాంటివాడినో తెలుసా..?

▸▸ మొదటి పేజీ తరువాయి



ఇది సహించలేని శంకర్ నారాయణ తనకు తారసపడిన సూర్య విలేకరిపై చిందులు తొక్కడమే కాకుండా బెదిరిం పులకు దిగారు. నా గతం ఏమిటో.... నేను గతంలో ఏమి చేశానో... నేను ఎలాంటి వాడిని తెలిసి కూడా నాపై వార్తలు రాస్తావా... నీకు ఎంత ధైర్యం ఉంటే కార్యాలయానికి వచ్చి నేను కూర్చునే ఖాళీ కుర్చీ ఫోటో తీసి పేపర్లో పెడతావా... నీ అంతు చూస్తానంటూ ఎగా దిగా చూస్తూ కోపంగా రగిలిపోయారు. నీతో రాయించే మీ సార్ నిన్ను ఎంతవరకు కాపాడుతాడో... చూస్తామంటూ... తీవ్ర బెదిరింపులకు గురి చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. చేసేదంతా విరుద్ధమైన కార్యక్రమాలు అందులోనూ పేకాట పాటించడమే కాకుండా వారి నుంచి భారీ ఎత్తున నిధులు దిగమింగారన్న ఆరోపణలు పలువురు ఎన్జీవో ఉద్యోగుల ద్వారానే వ్యక్తమవుతున్నాయి. తాను చేసే అక్రమాలు, బెదిరింపులు దౌర్జన్యాలు మారుకోవాల్సింది పోయి రెచ్చిపోయి మీడియాపై దురుసుగా ప్రవర్తించడం పట్ల పలువురు ఖండిస్తున్నారు.

## బీసీలను మభ్యపెడుతున్న చంద్రబాబు : సాకే నరేష్ విమర్శ




**అనంతపురము, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం, బీసీ సబ్ ప్లాన్, ఆదరణ అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు రోజుకు ఒక ప్రకటన చేస్తూ బీసీలను మభ్యపెడుతున్నాడని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ విమర్శించారు స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలను విస్మరించారని ఒక్క హామీ కూడా అమలు చేయలేదని కేవలం ఓటు బ్యాంకు యంత్రాలుగా బీసీలను వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అధికారం లోకి వచ్చిన వెంటనే బీసీ కార్పొరేషన్ల ద్వారా లోన్లు ఇస్తామని అప్లికేషన్లు సేకరించి ఇంతవరకు లోన్లు ఇవ్వకుండా బీసీలను కార్పొరేషన్ చుట్టూ తిరిగే విధంగా చేస్తున్నారన్నారు, బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, పోతలయ్య, నరసింహులు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

### మా ప్రాణం మీరే.. ఊపిరి ఉన్నంతవరకు

# మీ కోసమే పని చేస్తాం

### పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పరిటాల సునీత ఉద్వేగ భరిత ప్రసంగం

### 1350మంది సభ్యులతో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

### భారీగా హాజరైన పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు

### సమస్యలు వస్తే అలిగి ఇంట్లో కూర్చోవద్దన్న పరిటాల సునీత



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మా ప్రాణం మీరే... మీరే మమ్మల్ని ముందుండి నడిపించారు ఊపిరి ఉన్నంతవరకు మీ కోసమే పని చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. గురువారం రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. నగరంలోని బైపాస్ రోడ్ లో ఉన్న ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో వందలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండాకు వందనం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఇతర నాయకులు ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గంలో మరణించిన తెలుగుదేశం పార్టీ సభ్యులకు నివాళి అర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన 1350మంది బూత్, గ్రామ, యూనిట్, క్లస్టర్, మండల కమిటీల సభ్యుల చేత ఉమ్మడిగా ప్రమాణ స్వీకారం చేయించి వారందరికీ శాలువాలు పూలతో సన్మానం చేశారు. కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు మరియు మనోహర్ నాయుడు, ఆదోని కృష్ణమ్మ, తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు అంజనప్ప ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో ఎంతోమంది కష్టపడి నాయకులు పనిచేశారని వారందరికీ తగిన గుర్తింపునిచ్చే బాధ్యత తమది అన్నారు. ఇప్పటివరకు చాలామంది నాయకులకు ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా పదవులు వచ్చాయని వారు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఇంకా కొన్ని పదవులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే ఎంపిక చేస్తామన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు వస్తూ ఉంటాయని వాటన్నింటినీ మనసులో పెట్టుకుని ఇంట్లో అలిగి కూర్చోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. మీ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇంకా పింఛన్లు రానివారు, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే అవన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మనల్ని నమ్మి ఓటు వేసిన ప్రజలకు, అలాగే కష్ట కాలంలో మన కోసం పనిచేసిన కార్యకర్త లను ఎప్పటికీ మరువబోమన్నారు. వారికి ఇచ్చిన అన్ని హామీలు నెరవేరు స్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయని ప్రకాష్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత నాయకుల మీద ఉందన్నారు. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అంటే అదంతా మీరు పడ్డ కష్టం వల్లనేనన్నారు. అందుకే ఊపిరి ఉన్నంతవరకు మిమ్మల్ని మర్చిపోయే ప్రసక్తి లేదన్నారు. ప్రకాష్ రెడ్డి ఒక మహిళపై మూడుసార్లు ఓడిపోయిన అసమర్థుడ న్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి, ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. అందుకే 25 వేల ఓట్ల తేడాతో ప్రకాష్ రెడ్డిని ఓడించారన్నారు. తాము పరిటాల రవి పేరును మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకే ప్రయత్నం చేస్తున్నామని... ఆయన పేరు తగ్గించే ప్రయత్నం ఎక్కడా చేయబోమన్నారు. అలా చేస్తే కాలర్ పట్టుకుని నిలదీసే హక్కు ప్రతి కార్యకర్తకు ఉంటుందన్నారు. పార్టీ నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ ఏమైనా సమస్యలు ఉంటే మీలో మీరే చర్చించుకోకుండా మా వరకు సమస్య తీసుకొని వస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. ఎవరో చెప్పే గాలి మాటలు విని మీరు ఇంకోలా ఆలోచించవద్దన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తాము అండగా ఉంటామని ఊపిరి ఉన్నంతవరకు నాతోపాటు శ్రీరామ్ కూడా మీకోసమే పని చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గౌరీదేవి నిమజ్జన కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో ఆవరణంలో కార్తీక పౌర్ణమి రోజు శ్రీ గౌరీదేవి విగ్రహం ను ఆలయ ప్రాణాంగములో కళ్యాణకట్టపై ఏర్పాటు చేసి తొమ్మిది రోజులుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తొమ్మిది రోజు గురువారం ఉదయం శ్రీ గౌరీ దేవి అమ్మవారి ఉత్సవిగ్రహానికి పూజలు నిర్వహించి పూలతో అలంకరించిన ట్రాక్టర్ పై పూల రథం లోఉత్సవ విగ్రహం నుంచి పురవీధుల గుండా మేల తాళాలతో, కోలాటాలతో, భక్తి పాటలతో చిన్నారులు కలశాలతో ఊరేగింపుగా ఊరి సమీపంలో మంగోటి చెరువు లో శ్రీ గౌరీదేవి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ కమిటీలు, బూత్ కమిటీ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించనున్న ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు కాబడిన మండలాలు, మున్సిపాలిటీకి చెందిన గ్రామ, వార్డు, కమిటీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యుల ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## గ్రీవెన్స్ డేలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదికలో శుక్రవారం ఉదయం 10గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడు తుంది. కావున నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, మహిళలు తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలని శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కోరుతున్నారు.



## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాఖా గ్రంథాలయం గుంతకల్లు నందు నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడునని గ్రంథాలయాధికారి కె సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14వ తేదీ అనగా నేడు చాచా నెహ్రు జయంతి పురస్కరించుకుని, చిన్నపిల్లల చేసే వివిధ వేషధారణ దుస్తులతో ఫ్యాషన్ షో చేయబడును. ఈ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడును. ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా 15వ తేదీన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడును. 16వ తేదీన ప్రముఖ వ్యక్తులచే ప్రసంగాలు నిర్వహించబడును. 17వ తేదీన ప్రముఖ వ్యక్తుల చేత సెమినార్లు నిర్వహించుట, 18వ తేదీన విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ మరియు క్రీడా పోటీలు పోటీలు నిర్వహించబడును, 19వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత కార్యక్రమాలు పై పోటీలు నిర్వహించబడును. 20వ తేదీన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ముగింపు వేడుకలు భాగంగా స్వీయ పఠనం 58 గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు. ఈ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలులో వివిధ పోటీలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులుకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, వకృత్వ పోటీలు, ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి యొక్క మేధాశక్తిని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారు మరియు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించి పంపించి ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయాలని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ వ్యక్తులచే ప్రశంస పత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అంద చేయబడుతుందని గ్రంథాలయాధికారి కె సుజాత తెలిపారు.

### ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా మారుమూల ప్రాంతంలో

# దుప్పట్ల పంపిణీ



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మారుమూల గ్రామ మైనభూపతివారిపల్లి, చంద్రనాయక్ తాండ గ్రామాలలో గురు వారం రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు, దివ్యాంగులకు, వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మాన్సూర్ మాట్లాడుతూ చలికాలం ప్రారంభం కావడం, అలాగే అతి చలి తీవ్రత ప్రాంతాలు కాబట్టి పేద ప్రజలు చలితో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో తన వంతు సహాయం గా ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే ఏమైనా పేద ప్రజలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే తమ వంతు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నా రు. మీ అందరి సహకారంతో భవిష్యత్తులో పేద ప్రజలకు మరింత సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. దుప్పట్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రకాష్, వేణు, అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త, గ్రామస్తులు పాల్గొన్నారు..

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### వైద్య శిబిరానికి విశేష స్పందన



**గాండ్లపెంట, మేజర్ న్యూస్.:** మండలంలోని రెక్కమాను చెక్పోస్ట్ వద్ద తిరుపతికి చెందిన రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులచే గురువారం సర్పంచ్ సిఎన్ఎ సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. వైద్య శిబిరం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించారు. శిబిరం నందు కీళ్లు, ఎముకలు ,జనరల్, ఈ ఎన్ టి, యూరాలజీ ,న్యూరో సర్జరీ ,ప్లాస్టిక్ సర్జరీ, నెఫ్రాలజీ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటుగా ఆధ్యా త్మిక పద్ధతి ద్వారా ఎటువంటి కుట్టు లేకుండా లేజర్ లేపరో స్కోపీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న 23 మందికి ఆపరేషన్లు అవసరమని వారిని తిరుపతి రమాదేవి ఆసుపత్రికి తరలించారు. శిబిరానికి వచ్చిన ప్రజల నుంచి ఆధార్ కార్డు తీసుకొని వచ్చిన వారికి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు సర్పంచ్ సిఎన్ఎ సుధాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- బాబా వేడుకల్లో పాల్గొననున్న రాష్ట్ర పతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రి ముఖ్య మంత్రి
- పుట్టపర్తిలో భారీ బందోబస్తుతో పాటు ప్రత్యేక నిఘా
- అణువణువు తనిఖీల్లో నిమగ్నమైన పోలీసులు
- బందోబస్తులో మాట్రిక్స్ కెమెరాలతో పాటు హై క్వాలిటీ డ్రోన్స్ వినియోగిస్తున్నామన్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నవంబర్ 19 వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, 22, 23 వ తేదీల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, పుట్టపర్తిలో జరిగే శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంగా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. గత వారం రోజుల నుండి పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బృందాలు అణువణువు తనిఖీలు చేస్తున్నడంతో పాటు, రాత్రి వేళల్లో నైట్ డ్రోన్లతో ప్రత్యేక నిఘా చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, గత వారం రోజుల నుంచి రాత్రింబవళ్లు వీవీఐపీలు, వీఐపీలు పర్యటించే ప్రాంతాలలో స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తుండడంతో పాటు పుట్టపర్తి పట్టణంలోని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పుట్టపర్తి సమీప ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ స్వయంగా పర్యటించి అక్కడ తీసుకోవాల్సిన భద్రతా పరమైన అంశాలపై అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఇప్పటికే పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాల్లో మ్యాట్రిక్స్ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలోకి వచ్చి వెళ్లే ప్రతి ఒక్కరి వివరాలు అందులో నమోదు అవ్వడం జరుగుతుంది. ఇంతే కాకుండా గ్రేహౌండ్స్ సాయిధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబు స్క్వాడ్ తనిఖీ బృందాలు పుట్టపర్తి పట్టణ పరిసరాలపై ప్రత్యేక నిఘా ఉంచి, ప్రముఖుల పర్యటన కు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ విస్తృత తనిఖీలు చేపట్టారు.ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలు విమానాశ్రయం, హెలిప్యాడ్, రోడ్డు మార్గం, ప్రశాంతి నిలయంలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు ఏర్పాటు చేసిన ప్రాంతాలు, సాయి కుల్వంత్ హాల్, హిల్ యు స్టేడియంలో ఎస్పీ పర్యటించి పరిసరాలను స్వయంగా పరిశీలిస్తున్నారు. అంతే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పుట్టపర్తికి వచ్చే వాహనాలు, ప్రధాన రహదారులలో చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం తోపాటు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ అన్ని ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గారు స్వయంగా పర్వేక్షిస్తున్నారు. ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఏఎస్పీ, పోలీసులు పాల్గొన్నారు.

## బాలసముద్రంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల పరిధిలోని బాల సముద్రంలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ ఆదేశాల మేరకు గురువారం మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య విద్య ను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వకూడదని, ప్రజలు, విద్యార్థులు ఈ సంతకాల కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్ష్మి నారాయణమ్మ, మండల ఉపాధ్యక్షుడు కొండకమర్ల ముస్తఫా, ప్రశాంత్ రెడ్డి, పూల శంకర్, భాను ప్రతాప్, అమీర్, చంద్ర, రామ కృష్ణ, కొండయ్య, శివ, లక్ష్మీపతి, వెంకట శివ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హర్ష, హేమంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణం పనులు గురువారం కూటమి నాయకులు ముదిగుబ్బ సర్పంచ్ ప్రారం భించారు. స్థానిక పాత ఊరు, గేటు కొట్టాలా, శు భ భారతి పాఠశాల పరిసర ప్రాంతాల్లో ప్రజలు సరి అయిన రహదారి లేక పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి 16 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల ఏర్పాటు చేయనున్నట్లు, అలాగే చెలిమిబావి, వడ్డిపేట ప్రాంత ప్రజల రాకపోకల నిమిత్తం నాలుగు లక్షల రూపాయల వ్యయంతో కల్వర్టుల నిర్మాణం చేపట్టనున్నట్లు సర్పంచ్ లక్ష్మిదేవి చంద్రాయుడు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు, ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు.

## పేదల వైద్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి

- పేదల ఆరోగ్యం గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు
- పదేపదే అబద్ధాలు చెబితే నిజాలు కావు
- ఉషశ్రీ చరణ్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చు
- జగన్మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి కి అధికారం పై వ్యామోహం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని, మద్యం సేవింప చేసి రోడ్లపై వైసిపి ధర్నాలు చేస్తున్న పరిస్థితి అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. గురువారం ఆర్ అండ్ బి బంగ్లా నందు మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి నాయకులు ధర్నాలు చేస్తే మాకు మంచిదేనని మీరు చేసిన తప్పుడు విధానాలు, తప్పుడు పనులను ప్రశ్నించవచ్చు అన్నారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉత్తర శ్రీ చరణ్ ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని, పదేపదే అబద్ధాలు చెబితే అవి నిజాలు కావన్నారు. వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేస్తామని, మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని హామీలు ఏమయ్యాయి అని తెలపాలన్నారు. పేదల ఆరోగ్యం గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు సమాజ హితం కోసం పని చేస్తున్నామని గతంలో మీరు ఎన్ని చెరువులకు నీళ్లు ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ఎవర్ని చంపడానికి మీకు అధికారం ఇవ్వాలి ఇంకా ఎవరినైనా టార్గెట్ చేశారా చంపేసి ఎన్నికల్లో సానుభూతి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారఅని సూటిగా ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచన చేస్తున్నామని అందుకు తగ్గ అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. మీరు చేసిన ఆకృత్యాలు ప్రజలు మర్చిపోలేదని కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద క్యూలో నిలబెట్టిన దౌర్భాగ్యం వైసిపి ది అని విమర్శించారు. నిద్రలో కూడా ప్రజలు మీ ఆకృత్యాలను గుర్తించుకుంటే ఉలిక్కిపడతారన్నారు. పి పి కిట్లు అడిగినందుకు వైద్యులను చంపేసిన చరిత్ర మీదని తీవ్రస్థాయిలో ఆరోపించారు. అక్రమ మద్యం వ్యాపారం ప్రజల జీవితాలతో చలగాటం ఆడుకున్నారన్నారు. మీరు చేసిన తప్పులు ప్రశ్నిస్తే శవాలుగా మార్చిన చరిత్ర మీదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. పి పి పి విధానం వల్ల 10 మెడికల్ సీట్లు పెరుగుతాయన విషయం గుర్తుంచుకోవాలని హితువు పలికారు.

## నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి మస్తాన్ వలి పత్రికా ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఇవాళ చాలా సందర్భంగా నేటి బాలల దినో త్సవం సందర్భంగా బాలలతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖులు డాక్టర్ యస్. ఆర్. రంగనాథ్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య తదితరులను స్మరించనున్నారు. 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థుల కోసం చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వం, క్విజ్ , క్రీడా పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భం గా మహిళ సాధికార తపై చర్చాకార్యక్రమం, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం నిర్వహించడం తో పాటు విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం 20వ తేదీ సాయంత్రం జరుగనున్నదని, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పాఠకులు, అధ్యాపకులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# కేతిరెడ్డి.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు..!!

**అవును... మేము జాగిలాలమే విశ్వాసమైన కుక్కలం**
**- ప్రజల జోలికొస్తే బట్టలూడదీసి వారితోనే కొట్టిస్తా**
**- మీ ఐదేళ్ల కాలంలో చేయలేని అభివృద్ధి 16 నెలల్లోనే మంత్రి చేసి చూపించారు**
**- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై విరుచుకుపడ్డ హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** కేతిరెడ్డి... ఇతరులపై మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు... ప్రజల జోలికొచ్చిన వారిపై కన్నెత్తి చూసినట్లు ఆధారాలు దొరికితే... బట్టలూడదీసి వారితోనే కొట్టిస్తాను జాగ్రత్త అంటూ... మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఎన్డీఏ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేతిరెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే మంత్రి సత్య కుమార్ యాదవ్ కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి ధర్మవరానికి ప్రజలకు నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ చేయలేని అభివృద్ధి పనులు 16 నెలల కాలంలో చేసి చూపించారన్నారు. మీ తండ్రి కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్న కాలనీతో పాటు పట్టణవ్యాప్తంగా పలు ప్రాంతాలకు రూ.29.30 కోట్లతో నీటి సరఫరా మెరుగుపరచడం కోసం అమృత్ కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత మంత్రి సత్య కుమార్ దే అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నెలకొల్పిన సంస్కృతి సేవాసమితి ద్వారా రూ. 10 లక్షలతో పోతుకుంట బీసీ కాలనీలో వాటర్ ప్లాంట్, రూ. 35 లక్షలు హెచ్చించి లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా 20 మంది యువతులకు శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. 2400 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. మరో 11 మది యువతులకు ఉచితంగా బ్యాంకు కోచింగ్ ఇస్తున్న ఘనత కూడా మాదేనని 75 మంది వృద్ధులకు మోకాలు ఆపరేషన్ ఉచితంగా నిర్వహిస్తున్న ఘనత సత్య కుమార్ దే అన్నారు. మేము నీ గుట్టు విప్పితే ధర్మవరంలో తిరగలేవున్నారు. స్థలాలు పొలాలు తో చేస్తున్నట్లు ఆధారాలు దొరికితే నడి బజార్లో బట్టలూడదీసి ప్రజలతోనే కొట్టిస్తామన్నారు. 3.0 అంటున్నావు త్రీ అంటే ఏమో తెలుసా కూటమి జీరో అంటే మీరే మళ్ళీ కూడా జీరోగానే మిగిలిపోతారని ఆయన వెంగోక్తులు విసిరారు. బీసీలను విమర్శించేవారు భవిష్యత్తులో బాగుపడిన వారు ఎవరు లేరన్నారు. అందుకే మీరు ఎథిక్స్ లేని వ్యక్తిగా మిగిలిపోతున్నారని ఆయన ఆరోపించారు. మెడికల్ కాలేజీల స్థాపన విషయంలో రూ.700 కోట్లు మీ నాయకుడు దోచుకున్న మాట నిజం కాదంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా మాట్లాడేటప్పుడు హుందాగా వ్యవహరిస్తూ ముందు వెనుక ఆలోచించి వ్యవహరించాలని హరీష్ బాబు సూచించారు.

## సైన్స్ సెమినార్ నిర్వహణలో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం

**-శాంతినగర్ మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఉమాపతి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ సెమినార్ పోటీలలో మూడవ స్థానమును ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ లో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి శంకరపు గణేష్ కైవసం చేసుకున్నారని హెడ్మాస్టర్ ఉమాపతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్టు ద్వారా సైన్స్ టూర్ కి వారం రోజులు గుజరాత్ సైన్స్ టూరుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 27వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు ఏడు రోజులు గుజరాత్ కు వెళుతున్న సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు సైన్స్ ఉపాధ్యాయిని రేఖ, ప్రదీప్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యా కమిటీ, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చదువుల పండుగకు సిద్ధంకండి!

**58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ:**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల ప్రాముఖ్యతను, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా, ఈనెల 14 నుంచి 20 వరకు జరగనున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఫర్వీన్ భాను జిల్లా పరిషత్తు హై స్కూల్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రంథాలయాలు కేవలం పుస్తకాల కేంద్రాలు మాత్రమే కాదని, అవి జ్ఞాన సముపార్జనకు, సామాజిక వికాసానికి కీలకమైన వేదికలని అన్నారు. జిల్లా గ్రంథాలయాధికారి శీనా నాయక్ మాట్లాడుతూ, ఈ వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ వారోత్సవాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు ,పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఎస్సీ కాలనీలో కొత్త మోటర్లు మంజూరు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందనతో గ్రామస్థుల్లో సంతోషం**




**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలో సి సి రేవు పంచాయతి మరిమేకలపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తిన నేపథ్యంలో, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించి సమస్య పరిష్కరించారు.గత మూడు నెలలుగా కాలనీలో ఉన్న రెండు మోటర్లు పదేపదే చెడిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ ప్రజలు వినతిపత్రం ద్వారా మంత్రి తెలియజేయగా, ఆయన తక్షణమే చర్య తీసుకుని రూ.1 లక్ష నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతో రెండు కొత్త మోటర్లు, స్టార్టర్లు, కేబుల్ వైర్లు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్, మాజీ ఎంపీటీసీ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కమిటీ ఎంపిక

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల రెవిన్యూ కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆదేశముల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు గోరంట్ల మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది. అధ్యక్షుడిగా పూలేరు విఆర్ఓ కరణం నాగరాజా రావు, ఉపాధ్యక్షుడు గోరంట్ల 5వ సచివాలయం వి ఆర్ ఓ ఎం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మల్లాపల్లి విఆర్ఓ టి. పవన్ కుమార్, ట్రెజరర్ గా కొండాపురం వి ఆర్ ఓ సి. ప్రవీణ్ కుమార్ మరియు సంయుక్త కార్యదర్శిగా మలసముద్రం విఆర్ఓ బి లక్ష్మీనరసమ్మని ఎన్నుకోవడం అయినది.



## కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం..

**డాక్టర్ పుష్పలత, డాక్టర్ దిలీప్ కుమార్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టి నియంత్రణ కార్యక్రమములో భాగంగా డాక్టర్ పుష్పలత ,డాక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి పై అవగాహనా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని. ప్రతి ఆశా కార్యకర్త, మేల్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి, ఇంటి అందు గల అందరికీ కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించవలెనని వారు తెలిపారు. ఎవరికైనా శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నచో వారిని మెడికల్ ఆఫీసర్ కి రెఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రతి ఆశా కార్యకర్త మేలు వాలంటీర్లు తమకు కేటాయించిన గృహములలో తప్పక, విధిగా సర్వే నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తుంబి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మేల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణంలోని ఎరువుల దుకాణాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీసీ ఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, దుకాణము వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, ఎరువుల ధరలు, స్టాకు నిలువలు ప్రతిరోజు అప్డేట్ చేయాలని వారు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

**- అప్పుల దిగులుతోనే గుండెపోటని బంధువుల ఆవేదన**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: చేసిన అప్పులు తీర్చే శక్తి లేక దిగులు పడుతూ ఓ చేనేత కార్మికుడు గుండెపోటుతో మృతి చెందిన విషాద సంఘటన ధర్మవరం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు లోకి వెళ్తే ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ కు చెందిన ఆలుకుంట నరేష్ చేనేత కార్మికుడు గుండెపోటుకు గురై మృతి చెందాడు. గార్లదిన్నె మండలం మర్తాడుకు చెందిన ఆలకుంట నరేష్ (45) ధర్మవరంలో నివాసం ఉంటూ సొంత మగ్గం వేస్తూ జీవనం సాగించేవాడు. పెట్టిన పెట్టుబడులు రాక అప్పులు అధికమయ్యాయి. దీంతో సొంత మగ్గం అమ్మిన అప్పులు తీరలేదు. దీంతో కూలి మగ్గం నేస్తూ జీవనం సాగించేవాడు. చేసినప్పుడు తీరక రోజు భార్యతో కలసి దిగులు పడుతుండేవాడు. మంగళవారం సాయంకాలం ఒక్కసారిగా ఛాతిలో నొప్పిగా ఉందంటూ కుప్పకూలాడు. వెంటనే భార్య భాగ్యమ్మ చుట్టుపక్కల వారి సాయంతో ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ల సూచన మేరకు బెంగళూరుకు తరలించారు. అయితే బెంగళూరుకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య భాగ్యమ్మ కుమార్తె లిఖిత కుమారుడు పార్తు ఉన్నారు. కుమారుడు కుమార్తె ఇంటర్మీడియట్ చదువుతున్నారు. కుటుంబం పోషించే పెద్ద దిక్కు చనిపోవడంతో ఆ కుటుంబం రోదిస్తున్న తీరు పలువురిని తీవ్రంగా కలిసి వేసింది.

## అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోండి

**- ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన మేరకు 31.8.2025 లోపు అనధికారికంగా, మంజూరైన ప్లాన్ రూల్స్ కు విరుద్ధంగా నిర్మించబడిన భవనాలకు బిపిఎస్-2025 పథకము ద్వారా క్రమబద్ధీకరించుటకు అవకాశం కల్పించబడిందని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రమబద్ధీకరించుటకు ఇదొక మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా వారు తెలిపారు. బిపిఎస్ -2025 పథకం యొక్క సమాచారం కొరకు పట్టణంలోని వార్డు పరిధిలో గల సచివాలయంలో గాని పట్టణ ప్రణాళిక విభాగం, మున్సిపల్ ఆఫీసులో టౌన్ ప్లాన్ విభాగంలో గాని కార్యాలయ పనివేళల యందు సంప్రదించాలని వారు తెలిపారు .

## నేడు ప్రజాదర్బార్

**చెన్నేకొత్తపల్లి:మేజర్ న్యూస్** మండలానికి సంబందించిన ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ తేదీ 14-11-2025, శుక్రవారం మధ్యాహ్నం 01.00గంట నుంచి చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారు. కావున మీ సమస్యలను అర్జీ రూపంలో వ్రాసుకొని దానికి మీ ఆధార్ కార్డు, మీ ఫోన్ నెంబర్ తో పాటు ఇతర వివరాలను వివరంగా జత చేయాలని తెదేపా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి తెలిపారు.



జలవనరుల సద్వినియోగానికి

# వై వి ఆర్ నీటి విడుదల

కూటమి నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వర్షాభావ పరిస్థితి కారణంగా బీడులుగా మారిన చెరువులకు పునర్ వైభవం తేవడానికి, రైతాంగానికి ప్రణాధారమైన సాగునీరు వ్యక్తం కాకుండా సద్వినియోగ పరచాలన్న ఆలోచన తో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు గురువారం యోగివేమన రిజర్వాయర్ కుడికాలు ద్వారా నీటిని విడుదల చేసినట్లు యోగివేమన రిజర్వాయర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జయ ప్రకాష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా మండలంలో ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితి కారణంగా చెరువులు నీరందక బీడులుగా మారుతున్నాయని, చెరువులకు నీరు అందించాలని ఆయకట్టుదారుల వినతి మేరకు హంద్రీనీవా, యోగివేమన రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా మండల పరిధిలోని యోగివేమన రిజర్వాయర్ లో పూర్తిస్థాయికి నీరు చేరడం, వరద నీటి ప్రవాహం కొనసాగుతూ ఉండడంతో భద్రత, రిజర్వాయర్ నీటిని వృధా చేయకూడదని ఆలోచనతో రిజర్వాయర్ లోని నీటిని కుడి కాలువ ద్వారా దొరిగల్లు అంకన్నకుంట, కొడ వండ్లపల్లి చెరువుకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. తద్వారా గత కొద్ది సంవత్సరాలుగా బీడులుగా మారిన కొడవండ్ల పల్లి చెరువు ఆయకట్టుకు సాగునీరు లభిస్తుందని, అంకన్న కుంట నింపడంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల వ్యవసాయ బోర్లు, బావులలో నీటి సామర్థ్యం పెరుగుతుందన్నారు. అలాగే ఎడమ కాలువ ద్వారా నీరు వదలాలని ఆ ప్రాంత రైతుల వినతిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, యోగివేమన రిజర్వాయర్ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు శివయ్య, కుడి కాలువ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల నారాయణస్వామి, వెంకట నారాయణ, నారాయణ స్వామి, అనీఫ్, పలువురు తెలుగుదేశం నాయకులు వైవిఆర్ జేఈ కృష్ణ కుమార్, సుబ్బారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆ ఎలక్ట్రీషియన్ పై ఎందుకంత ప్రేమ ?

◆ తప్పులు చేస్తున్న చర్యలు శూన్యం

◆ ఆయన ఎక్కడ ఉన్నా ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు



**హిందూపురం, మేజర్ న్యూస్:** హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రీషన్ అంటే జిల్లా అధికారులకు ఎందుకంత ప్రేమ తెలియదు గానీ...ఆయన తప్పులు చేస్తున్న జిల్లా అధికారులు కనీస చర్యలు సైతం తీసుకోవడం లేదు. తప్పు అని తెలిసినప్పటికీ ఇది తప్పు అని ఏ ఒక్కరూ చెప్పడం లేదు... ఆ ఎలక్ట్రీషన్ పై ఎందుకంత ప్రేమ ఉందో తెలియదు... ఇంతకీ ఆ ఎలక్ట్రీషన్ ఎవరో తెలుసా...? అయితే మొత్తం చదువుదాం. హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలక్ట్రీషన్ గా అనంతపురం కు చెందిన చంద్రశేఖర్ విధులు నిర్వహిస్తున్నారు. ఈయన ప్రతి రోజు అనంతపురం నుంచి హిందూపురం కి వచ్చి వెళుతుంటారు. నిబంధనల మేరకు జిల్లా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రీషన్ ఆసుపత్రి లోని నిత్యం అందుబాటులో ఉండాలి. అయితే అతను అందుబాటులో ఉంటాడు. ఈయన అనంతపురంలో ఉదయం బయలుదేరి హిందూపురం కు సుమారు ఉదయం 10:30 నుంచి 11:30 గంటల మధ్యలో వస్తారు. అయితే ఇతను ఉదయం 9 గంటల లోపే ఆసుపత్రికి హాజరైనట్లు ఎఫ్ఆర్ఎస్ రిజిస్టర్ లో నమోదు లో ఉంది. నిజానికి ఎఫ్ ఆర్ ఎస్ హాజరు తీసుకోవాలంటే తప్పనిసరిగా ఆ ఆసుపత్రి ఆవరణలో హాజరు వేయాలి. అయితే అతను రైలు ప్రయాణంలో ఉన్న సమయం లోనే హాజరు ఎలా పడుతుందో ఎవరికి అర్థం కావడం లేదు. ఆసుపత్రి సిబ్బందితో మిలాకత్ ఐ ఏమైనా గోల్ మాల్ చేస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే ఆసుపత్రి లో విధులు నిర్వహించే ఓ కార్యాలయ సిబ్బందికి ఎలక్ట్రీషన్ ఆధీనంలో ఉన్న ఏసీ ని ఇవ్వడంతో పాటు ఇతనే స్వయంగా ఇంటికి వెళ్లి ఏసీ ని ఇంటిలో బిగించినట్లు ఆరోపణలు ఉన్నా యి. ఈ విషయం బయటకు రావడంతో పాటు వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో ఏసీ ని మళ్ళీ ఆసుపత్రిలోకి తీసుకొచ్చి పెట్టినట్లు తెలుస్తుంది. అయితే తీసుకెళ్లిన ఏసి ఏది... తెచ్చి పెట్టిన ఏసి ఏది...? రెండు ఒకటే నా అని అనుమానాలు ఆసుపత్రి సిబ్బందిలో వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం బయటకు రావడంతో గత నెల మెడికల్ సూపరిం డెంట్ అన్నపూర్ణ కలెక్టర్ సూచనల మేరకు మేము ఇచ్చారు. అయితే ఈమెకు 48 గంటల లోగా సంజాయిషి ఇవ్వాలని పేర్కొన్నప్ప టికీ సకాలంలో ఇతను సంజాయిషీ ఇవ్వ లేదు. దీంతో గత వారం రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ , జిల్లా కలెక్టర్ తో కలిసి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో సైతం ఈ ఎలక్ట్రీషన్ పై ఎక్కువ ఫిర్యాదులు రావడంతో వెంటనే షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చెప్పిన విధంగానే షోకాజ్ నోటీస్ ఇచ్చారు. దీనికి ఎలక్ట్రీషన్ చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఉన్న ఏసీ పోలేదని, ఆసుపత్రి లోనే ఉందని సంజాయిషీ ఇచ్చారు. అయితే కారు నెంబరు ఏపీ 02 సి కె 0234 వాహనంలో ఆసుపత్రిలో నుంచి ఏసీ ఎక్కడికి తీసు కెళ్లారు. తీసుకెళ్లిన ఏసి మరల ఆసుపత్రి లోకి ఎలా వచ్చింది, అది ఏసి వచ్చిందా...? వేరేది తీసుకొచ్చారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సమగ్రంగా విచారణ చేయడంతో పాటు ఆసుపత్రికి ఎన్ని ఏసీలు వచ్చాయి. అందులో ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి. ఇతర ఎలక్ట్రికల్ సామాగ్రి ఎంత కొనుగోలు చేశారు. అందులో ఎంత వినియోగించారు. మిగిలినది ఎక్కడ ఉంది అన్న అంశాలపై సమగ్రంగా విచారణ చేయడంతో పాటు రైలు ప్రయాణం లో వస్తున్న సమయంలో అతని ఎఫ్ ఆర్ ఎస్ ఎలా నమోదు అవుతున్నది అన్న కోణంలో అధికారులు సమగ్రంగా విచారణ జరిపితే ఎలక్ట్రీషన్ అవినీతి మొత్తం బట్టబయలు అయ్యే అవకాశాలున్నాయి. ఈ విషయాలన్నీ కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రులకు తెలిసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా అధికారులు పెద్ద మొత్తంలో అవినీతికి ఏమైనా పాల్పడ్డారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎలక్ట్రీషన్ ను సరెండర్ చేస్తున్నాం -మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ జిల్లా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రీషన్ చంద్రశేఖర్ పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ ను వివరణ కోరగా ఆమె ఆరోపణల్లో చాలావరకు వాస్తవ మేనని, అందుకోసం ఎలక్ట్రీషన్ ను జిల్లా అధికారికి సరెండర్ చేస్తున్నట్లు తెలిపారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల టిడిపి సీనియర్ నాయకులు గాలివీటి శ్రీరాములు నాయుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చిన్నఎల్లంపల్లి లో గాలివీటి శ్రీరాములు నివాసం కు చేరుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారుడు గాలివీటి కృష్ణమోహన్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

-హాజరైన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, పోలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**గుడిబండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గురువారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు వాల్మీకి సోదరులు, పెద్దలు గజ పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నాయకులు వాల్మీకి విగ్రహాన్ని ప్రారంభించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి మహర్షి పవిత్రమైన రామాయణ గ్రంథాన్ని రచించి మానవాళికి పరిచయం చేస్తే భారతీయుల మహాగ్రంథం రామాయణం ఆ మహాకవి అంశంలో పుట్టినటువంటి రాయలసీమ వాల్మీకి సోదరులు ఎప్పటినుంచో ఉన్నటువంటి ఎస్టీ సాధన, ఎస్టీ జాబితాలో చేర్చడంలోఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. గత 2014 తెదేపా హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకి సోదరుల కలను నెరవేర్చే విధంగా ఎస్టీ జాబితాలో చేర్చడం మంచిదేనని ఎస్సీ, ఎస్టీ అధ్యయన కమిటీ వేసి ప్రభుత్వానికి పంపించగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు.అనంతరం 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోవడంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేరుస్తాను అని చెప్పిన మాటను తుంగలో తొక్కి టిడిపి ప్రభుత్వంలో నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపించిన దానికి వ్యతిరేకంగా వన్ మాన్ కమిటీ వేసి తీర్మానం పంపించడంతో వాల్మీకిల ఎస్టీ జాబితా అక్కడే ఆగిపోవడం జరిగిందన్నారు. గతంలో కళ్యాణదుర్గానికి నారా లోకేష్ వచ్చినప్పుడు రాయలసీమలో ఉన్న వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చాలని తెలియజేయడం జరిగిందన్నారు. వాల్మీకి మహర్షి బోయలకే కాకుండా అన్ని కులాలకు మతాలకు మహర్షి అని ఆయన రచించిన రామాయణంలో ప్రతి ఒక్కరు ఆరాధిస్తు, పూజిస్తున్నారని ఆయన తెలిపారు. వాల్మీకిలను రాజకీయంగా అగ్రస్థానంలో పెట్టినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎప్పుడూ లేని విధంగా ముగ్గురు ఎమ్మెల్యే లను, ఒక ఎంపీని చేసింది తెలుగుదేశం పార్టీ నేనని ఆయన గుర్తు చేశారు. వాల్మీకులు అన్ని రంగాలలో విజయాలు సాధిస్తూ, ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అడవుల్లో ఉండి వేటని జీవనాధారంగా కొనసాగిస్తూ జీవించే ఒక సాధారణ వ్యక్తి వాల్మీకి మహర్షి అని, ఆయన సాధారణ జీవన విధానాన్ని మలుచుకున్నటువంటి తీరు మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు,సింగల్ విండో అధ్యక్షులు, వాల్మీకి కులస్తులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సర్దార్ వల్లభాయ్ పటేల్..150 యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయండి

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ జిల్లా యంత్రాంగం,ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి. సంయుక్త ఆధ్వర్యంలో కదిరి నందు నిర్వహించబోయే సర్దార్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ ను న ఈ నెల 15న ఉదయం 9:00 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐక్యత మార్చ్ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్" ఈ పాదయాత్ర కదిరి నందు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై ఎన్.టి.ఆర్ సర్కిల్ నుంచి బస్టాండ్, ఇందిరమ్మ విగ్రహం, కోర్ట్ రోడ్డు టవర్ క్లాక్ నుంచి తిరిగి ఎన్ టి. ఆర్ సర్కిల్ వరకు 5 కిలోమీటర్లు పాద యాత్ర నిర్వహించడం జరుగుతుందని, శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ హాజరుకానున్నారని తెలిపారు. పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు సర్దార్ పటేల్ గారు మొదటి హెరీమ్ మంత్రిగా పని చేసి అయన సారథ్యంలో భారత దేశం విభజన కాకుండా 565 సంస్థానాలు ఉక్కు సంకల్పం తో ఏకం చేసి 565 సంస్థానాలు ను భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. ఆయన స్ఫూర్తి తో ఐక్యత ప్రజలలో దేశ భక్తి ఐక్యత, మన జాతీయ గర్వం అనే నినాదంతో, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇంచా ర్జ్ జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బి సాటి జీవన్ కుమార్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంలో చిల్డ్రన్ పార్క్ ప్రారంభం





**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** –ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణ పరిధిలోని చిత్రావతి నదీ తీరాన చిల్డ్రన్ పార్కును బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, జాయ్ లుకాస్ అధినేత జాలి జాయ్ జోయాలుకాస్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించారు.శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జయాలుకాస్ తమ వంతుగా 1.20 కోట్లతో పుట్టపర్తిలో పార్కు నిర్మాణం చేపట్టింది. కేరళ నుంచి జోయాలుకాస్ మేనేజింగ్ ట్రస్ట్ జోలి జోయాలుకాస్ ప్రత్యేక హెలికాప్టర్ లో పుట్టపర్తి విమానాశ్రయంకు చేరుకోగా వారికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర స్వాగతం పలికారు, అనంతరం ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు. 1.20 కోట్లతో నిర్మితమైన పార్క్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సవిత, శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగామాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి బాబా తన సేవాస్ఫూర్తితో విద్య, వైద్యము, త్రాగునీరు పేదలకు అందించారని ఆయన సేవలు మరువరానివన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ సత్యసాయి బాబా లవ్ ఆల్ సర్వాల్ అనే నినాదంతో ప్రపంచ మానవాళికి ప్రేమ స్వరూపుడై భక్తుల మదిలో నిలిచి ఉంటారని, పుట్టపర్తి కి వచ్చే భక్తులకు ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పల్లె సింధుర మాట్లాడుతూ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నా అభ్యర్థన మేరకు రాష్ట్ర పండుగగా గుర్తించి అన్ని సదుపాయాలు సమకూర్చడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. బాబా చూపిన బాటలోనే పుట్టపర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు.జోయాలుకాస్ అధినేత జాలి జోయాలుకాస్ మేనేజింగ్ ఫౌండేషన్ మాట్లాడుతూ పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయిబాబా నడియాడిన చిత్రావతి నది తీరానకొత్తగా ప్రారంభించిన ఈ పార్క్ ఆధునిక వినోద మరియు పర్యావరణ అనుకూల సౌకర్యాలు వంటి లష్ గార్డెన్స్, చెట్లతో కప్పబడిన నడక మార్గాలు, సురక్షితమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం, ఓపెన్-ఎయిర్ జిమ్ తో జాగింగ్ సైక్లింగ్ ట్రాక్ లు, యోగా పెవిలియన్, అడ్వెంచర్ జోన్, వాటర్ ఫౌంటెన్ ప్లాజా, ధ్యాన మూలలు, మరియు షేడెడ్ సీటింగ్ ప్రాంతాలు. స్మార్ట్ స్థిరమైన లక్షణాలలో సౌరశక్తితో నడిచే లైటింగ్ మరియు సమర్థవంతమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థ ఉన్నాయన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కమాండ్ కంట్రోల్ రూమ్ విధుల నిర్వహణపై అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్- అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** –శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధుల నిర్వహణపై సిబ్బంది అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబు శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధుల నిర్వహణపై గురువారం పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కంట్రోల్ రూమ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజా భద్రతను మరింత మెరుగుపరచడం మరియు యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి భక్తి అనుభవాన్ని అందించడం అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24-7 ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీటీవీ ఫీడ్ మరియు డ్రోన్ సహాయంతో సేకరించిన సమాచారాన్ని ఆధారంగా గుర్తించిన సమస్యలను తగిన ప్రతిస్పందన బృందాలకు (భద్రత, వైద్య, తదితర) స్వయంచాలకంగా బదిలీ చేయడం, కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరించడం, సత్వర మరియు సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 176 సీసీటీవీ కెమెరాలు మరియు 8 డ్రోన్లను ఏర్పాటు చేస్తున్నారని, సుమారు 100 మంది సిబ్బందితో మూడు షిఫ్టులుగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ ఎస్పీ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, డీఎఫ్ఓ చక్రపాణి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# "సూర్య" కథనానికి స్పందన

## వీల్ చైర్‌ను అందించిన అధికారులు

**తప్పును నిస్సిగ్గుగా ఒప్పుకున్న అధికారులు**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డంప్ చేసిన వీల్ చైర్లను గురువారం సాయంత్రం సిబ్బందికి అందించారు. నేటి దినపత్రిక సూర్య లో గురువారం వైద్యం అందాలంటే అవస్థలు పడాల్సిందే అనే కథనం తీవ్ర దుమారం రేపింది. ఏకంగా రవికాంత్ రమణ ఇటీవల 2 లక్షల వ్యయంతో తన భార్య జ్ఞాపకార్థం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. అందించి వారం గడుస్తున్న కనీసం ఇంగిత జ్ఞానం లేని సంబంధిత అధికారులు వాటిని అందించకుండా ఏకంగా స్టోర్ రూమ్ లో భద్రపరిచారు. ఎందుకు భద్రపరిచారు అంటే నిస్సిగ్గుగా అందులో తమ పేరు లేదని కనీసం వారికి బాధ్యతను మరిచిపోయి పేరు వేయించేందుకు ఎన్ని రోజులు పడుతుంది అని ప్రశ్నించిన నేపథ్యంలో తమ తప్పులను తెలుసుకొని వాటిని అందించారు. నిండా నిర్లక్ష్యం అడుగడుగునా అవినీతి వ్యవహారంతో వీరు చేస్తున్న దౌర్భాగ్యమైన వ్యవహారంతో రోగులు తీవ్ర అవస్థలు పడే పరిస్థితి నెలకొంది.


ఆసుపత్రిలో వైద్యం అందాలంటే
ఇలా ఎత్తుకెళ్లాల్సిందే
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో దౌర్భాగ్యమైన పరిస్థితి
ఇటీవల అందించిన వీల్ చైర్ లు ఏమయ్యాయి.....
పక్కదారి పట్టించేసారా......

### మారని పనితీరు..

అధికారుల నిర్లక్ష్యంతో రోగులు అవస్థలు పడుతున్న విషయాలను "నేటి దినపత్రిక సూర్య" వరుస కథనాలను ప్రచురిస్తోంది. దీనిపై కనీసం స్పందించలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో సంబంధిత అధికారులు ఉన్న నేపథ్యంలో వారు ఉన్నతాధికారులకు తప్పుదోవ పట్టించే దిశగా సమాధానాలను చెబుతున్నారు. ప్రస్తుతం పడుతున్న ఇబ్బందులు కావని గతంలో తీసిన చిత్రాలను ఇప్పుడు ప్రచురిస్తున్నారంటూ నిసిగ్గుగా సమాధానాలను చెబుతున్నారు. మీలా దౌర్భాగ్యమైన పరిస్థితి ఏనాడూ పత్రికలు చేయలేదని వాస్తవాలను తెలుసుకునేందుకు ఆయా ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సీసీ ఫుటేజ్ లను పరిశీలించుకుని తమ విధానాలలో మార్పులు తీసుకుని రాండని కోరుతున్నారు. తమ నిర్లక్ష్యపు వ్యవహారాన్ని పక్కనపెట్టి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి..

**అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి..**
**అహుడ గ్రీవెన్స్ లో పలు అర్జీలు స్వీకరణ..**
**వివిధ అంశాలపై అహుడ చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సుదీర్ఘ సమీక్ష**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అర్జీదారులు సమర్పించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని అహుడ చైర్మన్ టిసి వరుణ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక అహుడా కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో చైర్మన్ టీసి వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పలు అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. అనంతరం అహుడ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. ఎం ఐ జి లేఔట్ లో అభివృద్ధి పనులను మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతపురం నగరంలో పింక్ టాయిలెట్ల నిర్మాణం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు తదితర పనులను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కే ఎం డి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్ దుష్యంత్, డి ఈ రేవంత్, జే పి ఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉంది..!



**- వక్ఫ్ బోర్డ్ సభ్యులు**

**తాడిపత్రి, మేజర్ న్యూస్**: రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని తాడిపత్రి వక్ఫ్ బోర్డ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వక్ఫ్ కార్యాలయంలో గురువారం వక్ఫ్ బోర్డ్ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ. 90 కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్ లకు నెలకు 5 వేలు,10 వేలు చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది అన్నారు. తాడిపత్రి పట్టణంలో అన్ని మసీదుల కు కలిపి మొత్తం రూ. 32,40,000 గౌరవ వేతనాలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు.సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ కమిటీ డైరెక్టర్ రేష్మ పర్వీన్, కౌన్సిలర్ అబ్దుల్ రహీం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హాజీ భాష, న్యాయవాది హనీఫ్ భాష, తాడిపత్రి వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ భాష, సెక్రటరీ పారుక్, జాయింట్ సెక్రెటరీ మహబూబ్ బాషా, ట్రెజరర్ ఖాదర్ పీరా, నెంబర్లు దాదా కలందర్, రఫీ, సిలార్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాలుగా ప్రకటించాలి - సిపిఐ డిమాండ్

**అధికారులకు వినతిపత్రాలు అందించిన నాయకులు**



కుందుర్పి, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఆ మండలాల్లోని రైతులను అన్ని రకాల ప్రజానీకాన్ని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ కుందుర్పి మండల సమితి పేర్కొంది. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయల వద్ద ఆందోళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక రామాలయం నుండి తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్న సిపిఐ నాయకులు తహసిల్దార్ ఓబులేష్, ఇన్చార్జి ఎంపిడిఓ రవిశంకర్లకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కరువుతో కొట్టు మిట్టాడుతున్న అనంతపురం జిల్లాలో ముఖ్యంగా అన్నిరకాలుగా వెనుకబడి, కర్ణాటక సరిహద్దులో ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని గత రెండు సంవత్సరాలుగా వర్షాలు లేక పంటల పండక ప్రజల పరిస్థితి దుర్భరంగా మారిందని, అనేక ప్రాంతాల్లో తినడానికి పూట గడవక వలసల బాట పట్టారని అధికారులు జోక్యం చేసుకొని నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలగా ప్రకటించాలని డిమాండ్ చెశారు. మండల కేంద్రంతో పాటు అనేక ప్రాంతాలలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కనీసం చర్యలు తీసుకోకుండా సమస్యలను జఠిలకరం చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలోని కనసయ్య గుట్టకాలనీలో తాగునీరు లేక ప్రజలు ఇప్పుడే అల్లాడుతున్నారని ఎండాకాలం వస్తే వారి పరిస్థితి ఏమిటన్నారు. అక్కడ బోరు వేసి తాగునీరు సరఫరా చేసి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అధికారులు తూతూ మంత్రంగా ఒకటి రెండు ట్యాంకర్లు నీళ్లు పంపి చేతులు దులుపుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో పూట గడవటం కోసం అనేకమంది ఉపాధిహామీ పనులపై ఆధారపడి ఉన్నారని, ఉపాధిహామీ కూలీల కోసం పని దినాలను పెంచి విస్తృతంగా పనులు కల్పించాలన్నారు. పనిచేసిన కూలీలందరికీ బిల్లులు పెండింగ్ లేకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు హరిదాసులు, వై గోపాల్, మండల కార్యదర్శి శివలింగప్ప, సహాయ కార్యదర్శి శ్యాముల్ నాయకులు గోపాల్, రవి, విరూపాక్షి, సనరంగప్ప, హనుమంతరాయుడు, గంగాధరప్ప, గోవిందప్ప, హనుమంతరాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాదంలో శివపురం పెద్దమ్మ తల్లి ఆలయ హుండి లెక్కింపు

**హుండి లెక్కింపును అడ్డుకున్న ఆలయ పూజారి కుటుంబ సభ్యులు**
**తమ విధులను అడ్డుకుంటే తగిన చర్యలు తప్పవన్న అధికారులు**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని శివపురం గ్రామంలో వెలసిన శివపురం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద హుండీ లెక్కింపు కార్యక్రమంను పూజారులు వారి కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నట్లు ఆలయ ఈఓ రంగస్వామి నాయుడు, ఇనెస్పెక్టర్ వన్నూరు స్వామి, జూనియర్ అసిస్టెంట్ గుర్రప్ప తెలియజేశారు.మండల కేంద్రంలోని శ్రీ ఆత్మారామాలయంలో సమీపంలోని విలేకరుల కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివపురం పెద్దమ్మ తల్లి దేవాలయం 2022లో దేవాదయశాఖలోకి ప్రభుత్వం తీసుకున్నట్లు వారు తెలియజేశారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో గుడి వ్యవహారాలు నడుస్తున్నాయని తెలియజేశారు.దాదాపుగా ప్రతి మూడు నెలలకు హుండి కూడా లెక్కిస్తున్నామని తెలియజేశారు.ఇప్పుడేమో పుజారి కుటుంబ సభ్యులు గుడి మా తాతల కాలం నుండి తమదేనని హుండి లెక్కించకూడదని అడ్డుకుంటున్నట్లు తెలియజేశారు. గత నెలలో కూడా ఉండి లెక్కింపు కార్యక్రమంనకు వచ్చినప్పుడు అధికారులను పెద్దమ్మ గుడి పూజారి కుటుంబ సభ్యులు అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని ఏమైనా ఉంటే న్యాయపరంగా చూసుకోవాలని వారు తెలియజేశారు.అందులో భాగంగా ఆలయ అభివృద్ధికి అధికారులు అడ్డుపడుతున్నారని వారు అందరికి తెలియజేయడం కూడా సరైన పద్ధతి కాదని ఇప్పటికే ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఆలయ అభివృద్ధి కోసం మంజూరు చేసిందని అక్కడ ఉన్న అర్చకులు,పూజారి కుటుంబ సభ్యులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు తెలియజేశారు.గుడి విషయం కోర్టులో ఉందని వారు అందరికీ తెలియజేస్తున్నారని కోర్టు ఏ విధమైన తీర్పు ఇచ్చిన తమకు సమంజసమేనని తాము అధికారులం కాబట్టి తమ విధులు తమ నిర్వర్తించుకుంటామని తెలియజేశారు.అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని కూడా పనిచేయకుండా చేస్తున్నారని దీనిపై కచ్చితంగా న్యాయపరంగా తగిన చర్యలు ఉంటాయని వీటి అన్నిటిపై శింగనమల పోలీస్ స్టేషన్లో సీఐ కౌలుట్లయ్య,ఎస్ఐ విజయ్ కుమార్ కు తాము ఫిర్యాదు చేసినట్లు వారు తెలియజేశారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

**- హాజరైన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు.**

గుడిబండ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గురువారం మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్ఆర్సిపి నాయకులకు వాల్మీకి సోదరులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి మహర్షి పవిత్రమైన రామాయణ గ్రంధాన్ని రచించి మానవాళికి పరిచయం చేశారన్నారు. భారతీయుల మహాగ్రంధం రామాయణం ఆ మహాకవి అంశంలో పుట్టినటువంటి రాయలసీమ వాల్మీకి మహర్షి బోయలకే కాకుండా అన్ని కులాలకు మతాలకు మహర్షి అని ఆయన రచించిన రామాయనణాన్ని ప్రతి ఒక్కరు ఆరాధిస్తు, పూజిస్తురన్నారు.. వాల్మీకులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహర్షి వాల్మీకి ఆయన జీవన విధానాన్ని మలుచుకున్న తీరు భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, అమరాపురం ఎంపీపీ ఈరన్న, మండల అధ్యక్షులు డియల్ యాంజరే గౌడ్, మందలపల్లి సర్పంచ్ అశ్వత్, కరే గౌడ స్థానిక నాయకులు కరుణాకర్,మంజునాథ్, రాజు రామాంజనేయులు, మంజునాథ,ఆంజనేయులు, వీరేష్,అనిల్,మమత నాగమణి, వైఎస్ఆర్సిపి నాయకులు,వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.



## కంపు కొడుతున్న

# దర్గా హొన్నూరు వీధులు

**- పట్టించుకునే నాథుడే కరువు! - దోమలకు నిలయంగా మురికి నీరు**
**- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు**





**బొమ్మనహల్,మేజర్ న్యూస్ :** మండలంలోని దర్గా హొన్నూరు గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా అటకెక్కింది. గ్రామంలో ఏ వీధిలో చూసినా వర్షపు నీరు మరియు మురుగునీరు నిలువ ఉండి తీవ్రమైన దుర్వాసనతో కంపు కొడుతున్నా, వాటిని తొలగించేందుకు పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి అయిన కనేకల్లు వెళ్లే దారితో పాటు, పలు వీధుల్లో, ముఖ్యంగా బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద మురికి నీరు నిలువ ఉండి దోమలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు విష జ్వరాల భయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ శుభ్రం చేయిస్తున్నప్పటికీ, కొన్ని వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు తమ ఇళ్లలోని బట్టలు పిండే నీళ్లు, స్నానం చేసే నీళ్లను నేరుగా వీధుల్లోకి వదులుతుండడంతో ఈ వాసన కంపు మరింత ఎక్కువవుతోంది. బయటి నుంచి గ్రామానికి వచ్చే వారు సైతం "ఇదేం గ్రామం? ఇంత వాసన, ఎక్కడపడితే అక్కడ మురికి నీరు ఉందేంటి?" అని విమర్శిస్తున్నారు. మురికి నీటి కారణంగా వీధుల్లో నడవలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రిపూట వృద్ధులు మరియు వికలాంగులు బయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దర్గా హొన్నూరులో నెలకొన్న ఈ అధ్వాన పరిస్థితిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అధికారులు పారిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. మురుగునీటి నిల్వకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, వీధుల్లో నీరు వదిలే ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చదువుతోనే.. సమాజభివృద్ధి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగర శివారులోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో గురువారం అనంతపురం రూరల్ మండలం కామారుపల్లిలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు .. అందరి చదవాలి – అందరూ ఎదగాలి అని నినాదంతో ర్యాలీ నిర్వహిస్తూ.. ప్రజలకు అవగాహన కల్పించారు. చదువుతోనే.. విజ్ఞానం, సమాజ అవగాహన, అభివృద్ధి, ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని, చదువు ప్రాధాన్యత ఎంతో అవసరం ఉందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కృష్ణా నాయక్..



కూడేరు మేజర్ న్యూస్:-మండల కేంద్రం పరిధిలోని జాతీయ రహదారిపై బ్రాహ్మణపల్లి సమీపం యందు రోడ్డు ప్రమాదం జరిగినది. ఉరవకొండ నుండి అనంతపురం వెళుతున్న ఇనోవా కారు రిజిస్ట్రేషన్ ఏపీ 16, అనంతపురం నుండి కూడేరు వైపు వెళ్తున్న టీవీఎస్ సూపర్ ఎక్సెల్ వాహనం పై వస్తున్న కృష్ణా నాయక్ వయస్సు 36, అతనికి భార్య రుక్మిణి బాయ్ ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం ఇన్నోవా కార్ ప్రయాణికులు ప్రమాదం జరిగిన కృష్ణానాయకును ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ మార్గమధ్యంలోనే చనిపోయినట్లు ప్రభుత్వ వైద్య అధికారులు తెలియజేయడంతో, ఇనోవా కారు ఓనర్లు ప్రయాణికులు అక్కడనుండి తప్పించుకుని పారిపోవడం జరిగిందని కృష్ణా నాయక్ కుటుంబ సభ్యులు దుక్కరసములో ఆవేదన వ్యక్తం చేశారు. కూడేరు పోలీసులు సిఐ రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పూర్తి వివరాలు తెలియజేయాల్సి ఉంది అని అన్నారు..

## శాస్త్రీయ వ్యవసాయంతోనే

# అధిక దిగుబడి సాధ్యం

### జిల్లా వ్యవసాయ సంచాలకులు ఉమామహేశ్వరమ్మ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు శాస్త్రీయ వ్యవసాయాన్ని అనుసరిస్తేనే అధిక దిగుబడి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా వ్యవసాయ సంచాలకులు ఉమామహేశ్వరమ్మ అన్నారు. గురువారం మండలంలోని పెద్ద కౌకుంట్లలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సంచాలకులు ఉమామహేశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ఆశించిన వేరుశనగ దిగుబడులు వచ్చినట్లు ఆమె తెలిపారు. పప్పు శనగలో వచ్చే కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విడివితో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. లేదంటే . ఎవర్ గోల్డ్ ఎక్స్ట్రా అనే మందును 100ఎం ఎల్ ఒక క్వింటా శనగకు విత్తన శుద్ధి చేస్తే మేలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మల్లేశ్వరి వేరుశనగ సాగు పద్ధతులు, యాంత్రికరణ



పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. వివిధ పంటల సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. శాస్త్రవేత్త బి కిషోర్ రెడ్డి పంటలలో వచ్చే చీడపీడల నియంత్రణ, యాజమాన్య పద్ధతుల పై దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యవసాయ సంచాలకులు కందిలో వచ్చే పూతలో పురుగు నివారణకు కొరజన్ 60 ఎంఎల్ మందును వంద లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎస్ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు, జిల్లా వ్యవసాయ అధికారులు రాకేష్ నాయక్, ఏఈఓ వెంకటనారాయణ, ఎంపీఈఓ ఆంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన

# మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందారెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీలో కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని పార్టీ పటిష్టత కోసం పని చేయాలని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కణేకల్లు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డితో అన్నారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో గురువారం మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డితో పాటు వైఎస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమనలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. జగన్ చాలా సేపు వారితో భేటి అయ్యారు. మండలంలో పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరు గురించి చర్చించారు. రాయదుర్గం నియోజకవర్గంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నేతృత్వంలో బాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని కన్వీనర్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుండి విశేష స్పందన కూడా లభించిందని చెప్పడంతో జగన్ సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ చురుకుగా పని చేయాలని జగన్ సూచించారు.



టీడీపీ సర్కారు చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులపై ప్రజల్లో తీసుకెళ్లి జాగృత పరచాలన్నారు. మెడికల్ కాలేజీ ప్రవేటీకరణ కుట్రపై ప్రజలను బాగా చైతన్యం చేయాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగభృతి ఇవ్వకుండా యువతను చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజల్లో తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. ప్రజ సమస్యలపై నిత్యం స్పందించి పోరాటం చేయాలన్నారు. వైఎస్సార్సీపీ కోసం కష్టపడి పని చేసే వారికి అధికారంలో రాగానే గుర్తింపు ఇచ్చి అన్నీ విధాలుగా ఆదుకొంటామన్నారు.

## గొర్రెల మందపై దూసుకెళ్లిన బస్సు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. గురువారం కళ్యాణదుర్గం – బళ్లారి మార్గంలో గొర్రెల మందపైకి దూసుకెళ్లిన బస్సు, అదుపు తప్పి, పంట పొలాల్లోకి వెళ్లి ఆగింది. ఈ ఘటనలో 6గొర్రెలు మృతి చెందాయి. ఆ సమయంలో బస్సులో 42మంది ప్రయాణికులు ఉండగా భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై పోలీసులు, ఆర్టీసీ అధికారులు విచారణ చేపట్టారు.

## ఆర్ అండ్ బి మార్గమధ్యంలో పడిన గుంత

### ఆదమరిస్తే అంతే గతి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం నుండి బెనికల్, ఎస్ ఆర్ ఎన్ క్యాంపు మీదుగా బళ్లారికి వెళ్లే మెయిన్ ఆర్ అండ్ బి మార్గమధ్యలో బెనికల్ వంక దగ్గర తారు రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈ రోడ్డు మార్గాన వందల మంది ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు ప్రతిరోజు తిరుగుతుంటాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి వ్యవసాయ దారులు వ్యవసాయ పనుల కొరకు కూడా పగలు రాత్రి అనే బేధాలు లేకుండా ఈ మార్గాన ప్రయాణిస్తుంటారు. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## పాత రస్తానే మాకు కావాలి

### అధికారులకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో గత 100 సంవత్సరాలుగా ఉన్న రాస్తాను మాకు కావాలని ఆర్డిఓకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత నూరు సంవత్సరాలుగా ఉన్న రాస్తాను హరిప్రసాద్ అనే వ్యక్తి భూమి కొనుగోలు చేసి ఈ రస్తా మా స్థలములో లేదని అంటున్నాడని, రీ సర్వే చేసి గతంలో ఉన్న రస్తానే, పాత రాస్తా ఉందని చూపించి దానికే ఎల్పీఎం నెంబర్ కూడా రెవెన్యూ వాళ్ళు ఇచ్చారని, కావున పాత రస్తానే ఉండే విధంగా చూడాలని అధికారులకు వినతి పత్రం ఇచ్చామని గ్రామస్తులు తెలిపారు.



# రేపు పంచాయతీ సాధారణ సమావేశం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం 2025 నవంబర్ 15వ తేదీ శనివారం ( రేపు ) నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సాధారణ సమావేశం వివరాలను విలేకరులకు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రేపు ( శనివారం ) ఉదయం 11 గంటలకు సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన సాధారణ సమావేశం జరుగుతుందని చెప్పారు. సమావేశానికి పంచాయతీ గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరుతున్నట్లు తెలిపారు.

## కేశ ఖండనకు హాజరైన ఎరుకల మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని ములకనూరు గ్రామానికి చెందిన పుల్లప్పగారి తిమ్మప్ప మనవరాలు , తారేష్, తులసి వారి తనయ వృశిక కేశ ఖండనాల (పుట్టు వెంట్రుకల) కార్యక్రమం అనంతపురంలోని రుద్రంపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మండల ఎరుకుల సేవాసంఘం అధ్యక్షుడు ములకనూరు ఎరుకుల సుబ్బరాయుడు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# వైభవంగా శ్రీ విఘ్నేశ్వర ధ్వజస్తంభ వార్షికోత్సవం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో "స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ విశ్వ వాసు నామ సం" దక్షిణాయన శరదృతే, కార్తీక మాస బహుళ నవమి గురువారం శ్రీ విఘ్నేశ్వర ధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం 8:30 నుండి సంకల్పం, మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆలయ సంప్రోక్షణ, నవగ్రహారాదన, కళశస్థాపన, పూజా కార్యక్రమాలు వేద పండితులు పురోహితుల చేత దైవంగా నిర్వహించారు. అనంతరం 10:30 గంటలకు మూలవిరాట్ కు ఏకవార, పంచామృతరుద్రాభిషేకం, ఆలయావరణంలో గణపతి హొమం, (అష్ట ద్రవ్యాలతో) నవగ్రహ హొమం, మహా సుదర్శన హొమం, బలి, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు మహా మంగళహారతి తీర్ధ ప్రసాద వినియోగంపై పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమంలు, హొమాలు తిలకించారు. అనంతరం స్వామిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు.

# బీఎస్పీ రాష్ట్ర వడ్డెర భాయ్ చారా కన్వీనర్ గా కొల్లకుంట నాగరాజు నియామకం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** బహు సమాజ్ పార్టీ రాష్ట్ర వడ్డెర భాయ్ చారా కమిటీ కన్వీనర్ గా బీఎస్పీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజును ఎంపిక చేసినట్లు రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వడ్డెర బాయ్ చారాకమిటీ కన్వీనర్ గా నాపై ఎంతో నమ్మకంతో ఈ నియమించిన రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షులు బిందెల గౌతమ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర కులస్తులలో రాజకీయ చైతన్యం నింపి బీఎస్పీ బలోపేతం చేస్తామని తెలిపారు. బిఎస్పి రాష్ట్ర, జిల్లా, తాలూకా, నాయకులు నూతన రాష్ట్ర వడ్డెర భాయ్ చారా కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొల్లకుంట నాగరాజు కు అభినందనలు తెలిపారు.

# నేడే ప్రమాణ స్వీకారానికి తరలిరండి

## టిడిపి కన్వీనర్ ధనుంజయ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో నేడు (శుక్రవారం) జరగనున్న టిడిపి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవానికి తెలుగు తమ్ముళ్లు తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ ధనుంజయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ కమిటీలకు నూతనంగా ఎన్నికైన కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరికీ ప్రమాణ స్వీకారంతో కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రజా వేదికలో నిర్వహిస్తున్నారని మండలంలోని తెలుగు తమ్ములందరూ కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అపరిశుభ్రతకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి



## ఎక్కడ చూసినా చెత్త చెత్త
## చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
## మామూళ్ల మత్తులే కారణమంటూ విమర్శలు

**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 13:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. పర్యవేక్షణను గాలికి వదిలేసిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే ప్రధాన కారణం అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొత్త కాంట్రాక్టర్ అందించిన మామూళ్ల మత్తులో తూగుతున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు నిదర్శనం అని విమర్శిస్తున్నారు. అతను అందించిన మామూలుగా మత్తుతో ఆసుపత్రి పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో ఎక్కడ చూసినా చెత్త మయంగా మారిందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు శు భ్రత పరిశుభ్రత స్వచ్ఛభారత్ పాటించాలని కేవలం నామమాత్రపు వ్యవహారాన్ని నడుపుతున్నారంటూ మూడవ శనివారం వస్తే కొత్త కొత్త వ్యవహారంతో ఫోటోలకు ఫోజులు అందించడం తప్ప ఆసుపత్రిలో గబ్బు వాసన కొడుతున్న ఏమాత్రం వారు పట్టించుకోవడం లేదంటూ దీంతో ముందు ఆసుపత్రిలోని చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోండి అంటూ ఇక్కడి రోగులు వారినే ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రికి వస్తే రోగాలు నయం అవుతాయో లేదో తెలియదు కానీ ఇక్కడ ఉన్న చెత్తతో దుర్భగ్యమైన పరిస్థితితో మరిన్ని కొత్త రోగాలు అలవాటు అవుతాయని అంటున్నారు. ఇలాగే కొనసాగితే ఆసుపత్రి అంతా చెత్తతో నిండిపోతుంది అంటున్నారు. పొద్దున లేస్తే ఎక్కడ చూసినా చెత్త మయంగా కనిపిస్తోందనీ విమర్శిస్తున్నారు.





# కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం

**రాయదుర్గం రూరల్ : మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలోని ఆవుల దట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం పై ఆశ కార్యకర్తలకు మరియు ఏ ఎన్ ఎం, ఎల్ హెచ్ వి లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినదని, ఈనెల 17వ తారీకు నుండి 30 వ తారీఖు వరకు గ్రామాలలో స్పర్శ లేని దాగి రంగు గల మచ్చలు ఉన్న ఎడల అది కుష్టు వ్యాధి కావచ్చు అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ అటువంటి వారికి చికిత్స అందజేయుటకు గ్రామాలలో సర్వే నిర్వహించి గుర్తించి వారికి సత్వరమే చికిత్స అందించినచో అంగవైకల్యం నుండి రక్షించుకోవచ్చు అని వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించడం జరిగినది. అదేవిధంగా ప్రస్తుత తరుణంలో క్యాన్సర్ విస్తృతంగా వ్యాపిస్తుందని కావున అంటూ వ్యాధులు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కానీ రోగాలను నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్గుర్తించడంలో భాగంగా నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు, గర్భసంచి క్యాన్సరు మొదలగు వాటిని గుర్తించడంలో ఎం ఎల్ హెచ్ పి మరియు ఏఎన్ఎం పాత్రలో ప్రముఖమని అన్నారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యాధిగ్రస్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపి కేసు నిర్ధారణ చేసి వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అనంతపురం నందు చికిత్స ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడమైనది. సూపర్వైజర్ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల ఆరోగ్య సంరక్షణ లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోనూ మరియు స్కూళ్లలో గల రెండు సంవత్సరం ల నుండి 18 సంవత్సరంలో వరకు బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఏవైనా లోపాలు ఉంటే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించాలని ఈ కార్యక్రమం డిసెంబర్ లోగా పూర్తి చేయాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవ మోహన్ సూపర్వైజర్ సుజాత ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల..
# ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య విద్యను ప్రోత్సహించాల్సిన కూటమి ప్రభుత్వం.. డబ్బున్న వారికే.. వైద్య విద్యను అందేలా.. ప్రభుత్వ వైద్య కళాశాలలను.. ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని.. విరమించుకోవాలని పిడిఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కేంద్ర వైద్య మండలి అనుమతితో నిర్మించిందని... ఇందులో దాదాపు పది కళాశాలలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయని.. అయితే అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం జీవో నెం. 107,108 తీసుకొచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను.. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) పేరుతో తన బినామీలకు, ప్రైవేట్ శక్తులకు వైద్య విద్యను అప్పగించడం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేటీకరణతో పేద ఎస్సీ, ఎస్టీ ,బీసీ విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షలా.. దూరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు. వైద్య విద్య ప్రైవేటీకరణ విరమించుకోకపోతే.... కూటమి ప్రభుత్వం పై విద్యార్థులతో కలిసి.. ఉద్యమిస్తామని వీరేంద్ర ప్రసాద్ హెచ్చరించారు.



## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

**పరిగి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా వైసిపి నుంచి తెలుగుదేశం లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నారు . పెనుకొండ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పరిగి మండలం కాలుపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసిపికి నీ వదిలీ గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన అందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు కొల్లకొండ అంజన్నప్ప పరిగి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి మారుతిప్రసాద్ ప్రవీణ్ రెడ్డి రంగనాథ్ కోటప్ప తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న నిరుపేద కుటుంబ పెద్దదిక్కు అంచాల్సర్ నాగేంద్రరావు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న లాల్ భాగ్ ఛా రాజా ఫ్రెండ్స్ సర్కిల్ అంత్యక్రియ లకు రూ. 9వేలు ఆర్థికసాయం అందజేసి దాతృత్వం చాటుకున్నారు. అలాగే గురు వారం ఆ కుటుంబానికి రూ. 10వేలు విలువ గల నిత్యవసర సరుకులను అందజేసి మానవత్వం చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి తమవంతు సాయం అందించడంపై ఎంతో సంతృప్తి కల్గిందని ఆ ఫ్రెండ్స్ సర్కిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మంజునాథరావు, హరీప్రవు, తిరుపతి, హమేష్, ఆర్ ఎస్ లింగాధర్, టీటీ అనిల్ కుమార్, స్వామిరావు, టీటీ నాగార్జున, రాఘవేంద్ర, సురేంద్ర, చంద్రకళ తది తరులు పాల్గొన్నారు.

## తెదేపాశ్రేణుల పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం విజయవంతం చేయండి

### మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 13:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు మడకశిర శాసన సభ్యులు, టీటీడీ బోర్డు మెంబెర్ రాజు మరియు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎం ఎల్ సి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రేపు అనగా 14-11-2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు మడకశిర ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో కొత్తగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్,యూనిట్, బూత్ కన్వీనర్లు, మరియు కో కన్వీనర్ లు, గ్రామ మరియు వార్డు కమిటీ అధ్యక్షుల పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారణ మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కూటమి నాయకులకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్టేట్ చైర్మన్లు,స్టేట్ కమిటీ మెంబెర్ అన్నీ పంచాయితీల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బోత్ కన్వీనర్ లు మరియు కో కన్వీనర్లు అందరూ తప్పకుండా హాజరుకావాలని మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి కోరారు.

## కార్యకర్తల మద్దతు, ప్రజాబలం ఉన్నవారికి
# మండల కన్వీనర్ పదవులు

### - ప్రత్యేక పరిశీలకులు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** శింగనమల నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ల నియామకంపై జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే శ్రావణి, నియోజకవర్గ నాయకులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డితో కలసి గురువారం అనంతపురం నగరంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్ ఎన్నిక సమయంలో కార్యకర్తల మద్దతు ఎవరికి ఉంది అనే విషయాలు ఎన్నిక పరిశీలకుల నుంచి తెలుసుకున్నారు. కార్యకర్తల మద్దతు, సమర్థత ఆధారంగా గార్లదిన్నె, నార్పల, ఎల్లనూరు మండలాలకు మండల కన్వీనర్ల పేర్లు ఖరారు చేశారు. బుక్కరాయసముద్రం, శింగనమల, పుట్లూరు మండలాలకు కన్వీనర్ల నియామకం కోసం మరోసారి కార్యకర్తల అభిప్రాయం తెలుసుకోవాలని నిర్ణయించారు. అయితే కార్యకర్తలకు చరవాణిలో మెసేజ్ ల ద్వారా అభిప్రాయ సేకరణ చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. అతి త్వరలోనే ఆరు మండలాలకు తెలుగుదేశం పార్టీ నూతన మండల కన్వీనర్లను నియమిస్తామని రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.



# అందని ఏ.ఎన్.ఎం. సేవలపై ఫిర్యాదు చేసిన జనసేన అధ్యక్షుడు భాను



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుడీ పంచాయితీ గ్రామ సచివాలయం కింద పనిచేస్తున్న ఏ.ఎన్.ఎం. హనుమక్క పై జనసేన పార్టీ అగళి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ ఆమె పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైద్యాధికారి చిదానందప్పకు గురువారం వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సదరు ఏఎన్ఎం కొత్తగా ఆగస్టు నెలలో మా పంచాయతీకి వచ్చిందని సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని మొబైల్ లో బయోమెట్రిక్ వేసి వెళ్ళిపోతుందని ఎలాంటి సేవలు అందించడం లేదని గ్రామ ప్రజలు ఆమె పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎక్కడో ఉంటూ గర్భిణీలకు, బాలింతలకు ఫోన్లు చేస్తూ ఎన్. సి. డి.,సి.డి, ఏ.ఎన్.సి. పి.ఎన్. సి. తదితర సర్వే పనుల కోసం ఓటిపి అడుగుతుందని వారు తొందరగా ఓటిపి చెప్పకపోతే వారిపై చాలా దురుసుగా మాట్లాడుతుందని, మాట తీరు సరిగా లేదని గర్భిణులపై విరుచుకు పడటం ఏమిటని జనసేన అధ్యక్షుడు మండిపడ్డారు. కావున ఆమె ప్రతి బుధవారము శనివారము క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి గర్భిణీలు బాలింతలకు ఇమ్యునైజేషన్ సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అగలీ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయన ఫిర్యాదు చేశారు.

# అనాథ మహిళ ను అక్కున చేర్చుకున్న మాతృశ్రీ ఆశ్రమం



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న కవిత అనే వృద్ధురాలను గురువారం అమడగూరు మండలం మాతృశ్రీ ఆశ్రమ నిర్వాహకులు అరుణ జ్యోతి తన ఆశ్రమానికి తీసుకెళ్లారు. ఆసుపత్రి వద్ద కాలు, తలలో పురుగులు పడి దీనావస్థలో ఉన్న వృద్ధురాలను కేఈకే ట్రస్ట్ గుర్తించింది.ఆ ట్రస్ట్ మాతృశ్రీ ఆశ్రమం లో ఉన్న అరుణ జ్యోతికి ఫోన్ ద్వారా తెలిపారు. ఆమె వెంటనే కదిరి ప్రభు త్వాసుపత్రికి వచ్చి మహిళ పరిస్థితిని గమనించింది. అక్కడున్న వైద్యులతో చికిత్స చేయించి తలలో పుండ్లు ఉండడం గమనించింది. వెంటనే తలంతా శుభ్రం చేయించి తలకు, కాలుకు కట్లు కట్టించింది. పట్టణ సిఐ నారాయణ రెడ్డి అనుమతి తో వృద్ధురాలను డాక్టర్ బాబా కలందర్ డ్రెస్సింగ్ చేశారు. కార్య క్రమంలో పాల్గొన్న వారికి ఆశ్రమ నిర్వాహకులు అరుణజ్యోతి ధన్యవాదాలు తెలుపుతూ వృద్ధురాలను ఆశ్రమానికి తీసుకెళ్లింది. ఆమె పేరు కవితగా చెబుతున్నట్లు ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి చెప్పింది. సందర్భంగా వృద్ధురాలను తీసుకెళ్తున్న అరుణ జ్యోతి పట్టణ సీఐ డివీ నారాయణ రెడ్డిని కలిశారు. సీఐ సైతం అనాథ ఆశ్రమం నెలకొల్పి సేవ చేస్తున్న అరుణ జ్యోతిని అభినందించారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా టీడీపి

## లక్ష్మన్న కుటుంబానికి రూ.5 లక్షలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** కేవలం వంద రూపా యలతో 5లక్షల బీమా కల్పించిన ఏకైక పార్టీ టీడీపీ అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు రూ. 5 లక్షల బీమా ప్రమా ద చెక్కును బాధితుల కుటుం బానికి ఎమ్మెల్యే అందజే శారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో కదిరి రూరల్ పట్నం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త జరిపిటి లక్ష్మన్న మృతిచెందారు.టీడీపీ సభ్యత్వం ఉండటంతో 5లక్షల బీమా మంజూ రు చేశారు. జరిపిటి లక్ష్మన్న భార్య జెరిపిటి రత్నమ్మ కు బీమా పత్రంను ఎమ్మెల్యే అందించారు.ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ లకు లక్ష్మన్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మా కుటుంబం కష్టంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి ఆదుకున్నారని పేర్కొన్నారు.దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా మంత్రి నారా లోకేష్ ఆలోచించారు. రూ.100 చెల్లిస్తే.. 5లక్షల బీమా వచ్చేలా చేశారు.ఇది కార్యకర్తల మీద మంత్రి నారా లోకేష్ కి ఉన్న ప్రేమకు నిదర్శనం. ఇలాంటి నాయకత్వంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తెలిపారు.

# యువతలో వేగంగా షుగర్ వ్యాధి

## మూడు సూత్రాలను పాటించండి
## అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం



డా. ఎం. వైభవ్
కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్
కిమ్స్ సవీర, అనంతపురం

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 13:** భారతదేశంలో సుమారు 5 కోట్ల మంది మధుమేహంతో ఉన్నారన్న విషయం తెలియకుండా జీవిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిని పరీక్షించుకోవడం ఎంతో అవసరం. మధుమేహం అనేది శరీరంలో కార్బోహైడ్రేట్లును సరైన విధంగా ప్రాసెస్ చేయలేకపోవడం వల్ల ఇన్సులిన్ లోపం లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ వల్ల ఏర్పడుతుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి (హైపర్ గ్లైసీమియా) పెరిగి అనేక రకాల సమస్యలు ఏర్పడతాయి.

**మధుమేహం అనేక రకాలుగా ఉంటుంది:**

**టైప్1 మధుమేహం:** చిన్న వయస్సులో కనిపించే ఈ రకం శరీరంలో పూర్తి ఇన్సులిన్ కొరత వల్ల వస్తుంది. టైప్ 2 మధుమేహం: ఇది అత్యంత సాధారణం (~90% కేసులు). ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ మరియు ఇన్సులిన్ లోపం వల్ల కలుగుతుంది.

**గర్భసంబంధ మధుమేహం:** గర్భధారణ సమయంలో ప్లాసెంటల్ హార్మోన్ల వల్ల ఇన్సులిన్ ప్రభావం తగ్గినప్పుడు కలిగే రకం.

**ఇతర రకాల మధుమేహం:** జన్యుపరమైన కారణాలు, ప్యాంక్రియాస్ సంబంధిత సమస్యలు, అధిక కౌంటర్-రెగ్యులేటరీ హార్మోన్లు.

భారతదేశంలో మధుమేహ ప్రబలత 11.4% కాగా, సుమారు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. వీరిలో ఇంకా 5 కోట్ల మంది రోగులు గుర్తించబడలేదు. యువతలో కూడా ఈ వ్యాధి వేగంగా పెరుగుతోంది.

**టైప్ 2 మధుమేహానికి ప్రమాదకర కారకాలు:**

ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, కుటుంబ చరిత్ర, వయస్సు, శారీకర వ్యాయమం చేయలేకపోవడం, పిసిఓఎస్, గర్భసంబంధ మధుమేహం. మధుమేహ లక్షణాలు కొన్ని సందర్భాల్లో స్పష్టంగా కనిపించవు. కాబట్టి, హై రిస్క్ గ్రూపుల్లో రక్తంలో చక్కెర స్థాయి తరచుగా పరీక్షించడం చాలా అవసరం. ఇది గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం, కంటి చూపు మందగించడం, లైంగిక సమస్యలు, పాదాల్లో అల్సర్స్, గాయాలు, కాలు తొలగించాల్సిన పరిస్థితుల నుంచి కాపాడుతుంది.

మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం, నివారించడం. ప్రజల్లో చక్కెర పరీక్షపై (షుగర్ టెస్ట్) అవగాహన పెంచాలి, జీవనశైలి మార్పులు చాలా అవసరం, వ్యాయామం, జాగింగ్, క్రీడలు, కార్డియో వర్కౌట్స్, ఆహార నియంత్రణ, ప్రోటీన్లు, ఫైబర్ ఎక్కువగా తీసుకుని, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు తగ్గించాలి, శరీర బరువు 5-10% తగ్గించాలి, నిద్ర %-% ప్రతి రోజు 7%-%9 గంటలు, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి, పొగతాగే అలవాటు మానేయాలి. మధుమేహం వచ్చాక, నిరంతరంగా వైద్యులను సంప్రదిస్తూ చికిత్స కొనసాగించాలి. ఇప్పుడు చాలా ఆధునిక మందులు, ఇన్సులిన్ లభిస్తున్నాయి. %ఎపా1ఎ% స్థాయిని 7% లోపు ఉంచుకోవాలి. కానీ మన దేశం గ్లోబల్ సగటు 7% కి 9.1% %ఎపా1ఎ%తో ఉంది. ఇది చాలా ప్రమాదకరం. దీన్ని తగ్గించాల్సిన అత్యవసరం ఉంది.



# రూ. 46 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 41 మందికి రూ. 46 లక్షల చెక్కులు మంజూరు కాగా గురువారం పట్టణంలోని ఆర్ఎంపీ బంగ్లా అతిథి గృహం నందు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత 15 నెలల కాలంలో రూ.2.24 కోట్ల సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్సలు చేయించుకోవడానికి వీలు లేని వారికి ముఖ్యమంత్రి సహాయ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి పెద్దన్నగా నిలు స్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయాలని సూచించిన నారాలోకేష్



**నార్పల మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం శ్రమించాలని కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ కి విద్యా, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ సూచించారు. విజయవాడలోని నారాలోకేష్ క్యాంపు కార్యాలయంలో శింగనమల నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ స్థానిక రాజకీయ పరిస్థితులను నారా లోకేష్ కి వివరించి ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ విజయం సాధించేలా కష్టపడి పని చేయాలని నారా లోకేష్ సూచించినట్లు ఆయన తెలిపారు.

## హిందూపురం బీసీ బాలుర హాస్టల్‌లో
# మౌలిక సదుపాయాల మెరుగుదల



**హిందూపురం మేజర్ న్యూస్:** పిడీఎస్‌యూ విద్యార్థి సంఘం పోరాటం ఫలితంగా హిందూపురం ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల హాస్టల్‌లో మౌలిక సదుపాయాల పెంపు చేపట్టారు. గదుల కిటికీలకు మెష్‌లు, కొత్త బాత్రూం టాయిలెట్లకు ఎలక్ట్రిక్ పాయింట్లు, పెయింట్ ఏర్పాటు చేయగా, హాస్టల్ ప్రాంగణంలో చెత్తను తొలగించి, మెనూ బోర్డు కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల సమస్యలకు స్పందించి చర్యలు తీసుకున్న అధికారులు బీసీ ఏఎస్‌డబ్ల్యూ గారు, హాస్టల్ వార్డెన్‌కు పిడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాబావలి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాన కార్యక్రమానికి విరాళం

## అందించిన ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి 15,000/- నగదు అందజేత



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 13:** ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రుద్రంపేట పంచాయతీ, వికలాంగుల కాలనీ అజయ్ గౌస్ కాలనీ నందు మరకత లింగ శివపార్వతి సమేత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ అన్నదాన కార్యక్రమమునకు ఎంఎస్ఎస్ సేవా సంస్థ వారు రుద్రంపేట వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా 15,000/- వేల రూపాయలు బ్యాంకు చెక్కును ఆలయ కమిటీ వారికి అందజేశారు. అనంతపురం జిల్లాలోని తొలిసారిగా ప్రత్యేకమైన ఆలయాన్ని నిర్మిస్తున్న నేపథ్యంలో ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా విరాళాన్ని అందించినట్లు ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. కుల మతాలకు అతీతంగా వ్యవహరించి ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు తమ ప్రత్యేక గుర్తింపును తీసుక్కు వస్తున్నారని కమిటీ సభ్యులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయం అత్యంత సుందరంగా తీర్చిదిద్ది పడిందని తెలిపారు. ఈ మంచి కార్యక్రమంలో వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్, ఆ వేట రామ్మూర్తి, వైస్ ప్రెసిడెంట్, గవ్వల శ్రీనివాసులు, సెక్రటరీ, వరుణ్ చౌదరి, జాయింట్ సెక్రెటరీ, మాల పరంధామ, ట్రెజరర్, బసినేని వెంకటేశులు, కార్యదర్శి, ముట్టాల పెద్దన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారిగా కుమార స్వామిరెడ్డి ఎన్నిక



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండలం లోని శెట్టిపల్లి వాసి కుమార స్వామి రెడ్డిని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోశా ధికారి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తన నియామకానికి అన్ని విధాల సహకరించిన విశ్రాంత సబ్ కలెక్టర్ బివి విశ్వనాథ్ కు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**లేపాక్షి మేజర్ న్యూస్:** నేటి నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంధాల అధికారి మల్లికార్జున పేర్కొన్నారు , ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం గ్రంథాలయాలపై అవగాహన, పుస్తక పఠనం పై ఆసక్తి పెంచడం, డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .

## ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ నాయక్ ను సన్మానించిన ఎంపీడీఓ భాస్కర్



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో ఉపాధి హామీ పథకంలో నాగులగుడ్డం తాండ ఉపాధి హామీ కూలీలను వందశాతం ఈకేవైసీ చేసిన తాండా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ నాయక్ ను ఎంపీడీఓ భాస్కర్ ఉపాధిహామి ఏపీఓ భాగ్యలక్ష్మి,ఈసీ దామోదర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏంపీడీఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా తాండా ఫీల్డ్ అసిస్టెంట్ ని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం ఉపాధిహామీ కూలీలకు వందశాతం ఈకేవైసీ త్వరలో పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల కోసం ఏఐఎస్బి వినతిపత్రం



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్బి నాయకులు తహశీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లేపాక్షి, చలమత్తూరు, పరిగి, సోమందేపల్లి మండలాల విద్యార్థులు హిందూపురానికి వచ్చి డిగ్రీ చదివే అవకాశం లేక పేద విద్యార్థులు చదువు మానేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల అధిక ఫీజులతో విద్యార్థులు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూపురంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, గోపి, భరత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రఘు, వినోద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలి



**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం లో గురువారం నాలుగవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులకు మంచి స్పర్శ – చెడు స్పర్శ గురించి అవగాహన, మరియు పర్యావరణ అనుకూల జీవనశైలి విధానంపై అవగాహన కల్పించారు. బాలల దినోత్సవ వేడుకల కోసం విద్యార్థులకు శిక్షణ, 100 నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

## వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ





**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం కదిరేపల్లి గ్రామంలో వాల్మీకి సంఘం మరియు వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా..కదిరేపల్లి గ్రామంలోని మహిళలు పలు రకాల పుష్పాలతో ఎంతో ఆకర్షణీయంగా కనువిందుగా జ్యోతిలను తయారుచేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,లతో పాటు అనంతపురం పార్లమెంటు సభ్యులు,అంబికా లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వాల్మీకి సంఘం సభ్యులు శాలువా కప్పి సన్మానించడం. జరిగినది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి...

# రుణాల మంజూరు చేయరా ?

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అర్హులైన చేతి వృత్తిదారులందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను, ఆదరణ పథకం కింద పనిముట్లు మంజూరు చేయాలని జిల్లా సిపిఐ, చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బిసి కార్పొరేషన్ ఆఫీసు ముందు చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ



జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య మాట్లాడుతూ కేంద్రంలో విశ్వకర్మ యోజన పథకం , రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే చేతి వృత్తి దారులకు, పేదలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడిచిందని నేటికీ అతి గతి లేదన్నారు. దాదాపు 60 కుల,వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం.. అర్జీలు స్వీకరించి లబ్ధిదారులను కూడా ఎంపిక చేసి నేటికీ రుణాలు మంజూరు చేయక పోవడం దుర్మార్గమన్నారు. స్వయం ఉపాధితో చేతి వృత్తి దారులందరూ తమ సొంత కాళ్లపై నిలదొక్కుకొని జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా జిల్లా అధ్యక్షులు నాగప్ప, నాయకులు టిసి భూషణ, రాజు, రాము, విశ్వబ్ర లక్ష్మీనారాయణ, గోవిందరాజులు , రఘు, భాస్కర్, శ్రీనివాసుల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెడతామంటే ఉపేక్షించం




- ◆ వైసీపీ నాయకులను బెదిరిస్తే స్టేషన్ ముందే బైఠాయిస్తాం
- ◆ న్యాయం కోసం ఎస్పీ, అవసరమైతే డీజీపీ దృష్టికి తీసుకెళ్తాం
- ◆ వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు
- ◆ పోలీసులు ఇదే పద్ధతి కొనసాగితే లీగల్‌గా ముందుకెళ్తాం
- ◆ వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్‌గా ఉంటే పోలీస్‌స్టేషన్లకు పిలిపించి కేసులు పెడతామని బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ అన్నారు. న్యాయం కోసం అవసరమైతే పోలీస్‌స్టేషన్ ఎదుటే బైఠాయిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ విజయవంతమైంది. ఈ క్రమంలో ర్యాలీలో యాక్టివ్‌గా పాల్గొన్న వారిని గుర్తించి వారిలో కొందరు యువజన, మైనార్టీ నేతలను గురువారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి చేయి చేసుకున్నారు. ఈ విషయాన్ని యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత లీగల్ సెల్ నాయకులతో కలిసి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి జరిగిన ఘటనపై సీఐ రాజేంద్రనాథ్‌తో మాట్లాడారు. అనంతరం వైసీపీ నాయకులు బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీలో యాక్టివ్‌గా పాల్గొన్న వారిని గుర్తించి భయభ్రాంతులకు గురి చేసేలా ఫొటోలు పెట్టుకుని మరీ పోలీసులు భయపెట్టినట్లు సాకే చంద్రశేఖర్ తెలిపారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో యువకులను కొట్టారని, కేసులు పెడతామని బెదిరించినట్లు చెప్పారు. ఎందుకు తీసుకొచ్చారని సీఐ రాజేంద్రనాథ్‌ను అడిగితే అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. స్టేషన్‌కు తీసుకొచ్చిన వాళ్లలో కొందరిపై ఒక్క కేసు కూడా లేదని తెలిపారు. "ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు తొత్తులుగా ఉండాలంటే ఉండండి. అది మీ విజ్ఞత. ఇదే సమయంలో మా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించము. న్యాయం కోసం స్టేషన్ ముందే బైఠాయిస్తాం. త్రీటౌన్ సీఐ గతంలో ఏం చేశారో, ఎలాంటి వ్యవహారాలు నడిపారో అన్నీ తెలుసు. అవన్నీ ఇప్పుడు చెప్పడం సందర్భం కాదు. పోలీసుల వ్యవహారశైలి ఇలాగే ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకెళ్తాం. అప్పటికీ న్యాయం జరగకుంటే డీజీపీ దృష్టికి తీసుకెళ్తాం" అని సాకే చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. అనంతపురంలో ర్యాలీ విజయవంతం కావడంతో టీడీపీ నేతల్లో గుబులు మొదలైందని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బైండోవర్ పేరుతో వైసీపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిచారన్నారు. సీఐని అడిగితే పాత కేసులని దాట వేసినట్లు చెప్పారు. ఇదే పద్ధతి కొనసాగితే లీగల్‌గా పోరాటం చేస్తామన్నారు. ఎవరిపై అయినా దాడి చేసి గాయపరిస్తే ప్రైవేట్ కేసులు పెట్టి కోర్టు ద్వారా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త , వైసీపీ ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, న్యాయవాది బాషా, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జానీ, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షుడు కసిరెడ్డి కేశవరెడ్డి, మైనార్టీ విభాగం నాయకుడు ఆసిఫ్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు దాదు, హర్ష, సుబ్బారావు, రోహిత్, ఆకాష్, ఘన, ప్రసాద్, కిరణ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు అనిల్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి నీకు లేదు..**
**పేదలకు కార్పొరేట్ వైద్యం అందటాన్ని జీర్ణించుకోలేకనే విమర్శలు..**
**జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. రాష్ట్రమంతా మెచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనను విమర్శించే స్థాయి నీకు లేదు. ప్రజల్లో చరిష్మా లేదని.. పవన్ కళ్యాణ్ను విమర్శిస్తే వార్తల్లో నానచ్చున్న చీప్ ట్రిక్ తో ఇంకోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరికీ పంపిణీ చేశామన్నారు. పి పి పి విధానం ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే.. పేదలకు నాణ్యమైన వైద్యం అందితే ఇక రాష్ట్రంలో మనుగడ ఉండదన్న ఉద్దేశంతోనే వైసిపి నానా యాగి చేస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ పై ఎవరైనా సరే అనవసర వ్యాఖ్యలు చేస్తే జనసైనికుల ఆగ్రహానికి గురికావాల్సింది వస్తుందని వరుణ్ హెచ్చరించారు.



# ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌పై అవగాహన

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.నాగమద్దయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి రామ్మోహన్ రెడ్డి గురువారం తాడిపత్రి ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. అలాగే పట్టణం లోని మద్యం షాపులను సందర్శించారు. షాపుల వద్ద వినియోగా దారులు కొనుగోలు చేసే మద్యం నాణ్యతను మొబైలు ఫోన్ నుంచి స్కాన్ చేసి కనుక్కొనే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఎక్సైజ్ సురక్ష మొబైలు ఆప్ పై అవగాహన కల్పించి ఎక్సైజ్ సురక్ష మొబైలు ఆప్ గురించిన కరపత్రాలు మద్యం వినియోగ దారులకు పంచారు. అదేవిధంగా ప్రతి మద్యం సీసాను స్కాన్ చేసి అమ్మాలని మరియు ప్రతి మద్యం షాప్ నందు జెన్యూనిటీ స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని నౌకార్లని/మద్యం యాజమనులని ఆదేశించారు. అదేవిధంగా నకిలీ మద్యంపై నిరంతర నిఘాతో కట్టడి చేయాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా బెల్ట్ షాపులు ఎక్కడ ఉండకూడదు అని, ప్రభుత్వ నియమ నిభంధనలు ఉల్లంఘించి లైసెన్స్ కలిగిన మద్యం షాపుల నుంచి బెల్ట్ షాపులకి మద్యం సరఫరా చేస్తే చట్టపరంగా కఠిన దండన తప్పదని, లైసెన్సు రద్దు కు సిఫార్సు చేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించమని హెచ్చరించారు. అదేవిధంగా అన్నీ మద్యం షాపుల వద్ద ఎక్సైజ్ సురక్ష మొబైలు ఆప్ గోడ పత్రాలని అతికించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ గడ్డం నాయుడు,ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.